




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 07 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 47 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## కాంగ్రెస్ సునామికి బిఆర్ఎస్ కొట్టుకుపోయింది

- కావ్యను అత్యధిక మేజార్టీతో గెలిపించాలి.
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

➤ మిగతా 2వ పేజిలో..

### దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనుల

## కోటా పెంచుతాం

- రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి
- మధ్యప్రదేశ్ ప్రచారంలో రాహుల్ వెల్లడి



**భోపాల్, మే6** (అక్షరంన్యూస్) కుల ఆధారిత రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం గరిష్ఠ పరిమితిని తొలగించి దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులకు రిజర్వేషన్ల కోటాను కాంగ్రెస్ పెంచుతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని రత్నాంలో ఒక ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని చెప్పారు.రాజ్యాంగాన్ని అంతం చేయాలని, మార్చాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ ఆలోచిస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు. జల్(నీరు), జంగల్(అడవులు), జమీన్(భూమి)పై రాజ్యాంగం మీకు హక్కు ఇచ్చిందని, ఆ హక్కులను తొలగించాలని, సంపూర్ణ అధికారం తన వద్దనే ఉంచుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ భావిస్తున్నారని చేతిలో రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకుని రాహుల్

➤ మిగతా 2వ పేజిలో..

## నేడు మూడోదశ ఎన్నికలు

- 94 పార్లమెంట్ స్థానాలకు పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- పోటీలో అమిత్ షా, జ్యోతిరాదిత్య, శివరాజ్ సింగ్

**న్యూఢిల్లీ, మే6** (అక్షరంన్యూస్)
దేశంలో సార్వత్రిక ఎన్నికలు కొనసాగుతున్నాయి. మొత్తం ఏడు విడతల్లో ఎన్నికలు జరగనుండగా.. రెండు విడతలు పూర్తయ్యాయి. మూడో విడతలో భాగంగా పది రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 94 పార్లమెంట్ స్థానాలకు మంగళవారం మే7న పోలింగ్ జరగనుంది. ఈ లోక్‌సభ స్థానాల్లో ఎన్నికల ప్రచారం ఆదివారం సాయంత్రంతో ముగిసింది. మూడో దశలో అసోంలో

➤ మిగతా 2వ పేజిలో..

### ఆర్థిక నిర్వహణలో

# వైకాపా విఫలం

- అవినీతి నిర్వహణలో మాత్రం సక్సెస్
- పూర్తి అవినీతిలో కూరుకుపోయిన ప్రభుత్వం
- మూడు రాజధానుల పేరిట రాజధానికి ఎసరు
- మద్యనిషేధం పేరుతో సంత మద్యం వ్యాపారం
- పోలవరానికి డబ్బులు ఇచ్చిన పూర్తికాని వైనం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే ఏపిలో అభివృద్ధి సాధ్యం
- రాజమండ్రి సభతో ప్రధాని మోడీ పిలుపు



**రాజమహేంద్రవరం, మే6** (అక్షరంన్యూస్)
టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని ప్రదాని పేర్కొన్నారు. అయితే అలాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఈ వైసీపీ ప్రభుత్వం అప్పుల ఊబిలో నెట్టిందని విమర్శించారు. సోమవారం రాజమండ్రిలో ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. నా ఆంధ్రా కుటుంబ సభ్యులకు నమస్కారాలంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ నేలపై నుంచే సరికొత్త చరిత్రను లిఖించబోతున్నామన్నారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. మే 13వ తేదీన ఏపీలో కొత్త అధ్యాయం మొదలు కాబోతుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో అధికార వైసీపీని ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తారని చెప్పారు. ఈ వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి గతి తప్పిందని.. ఇంకా చెప్పాలంటే ఈ వైసీపీ ప్రభుత్వం తిరోగమనం బాట పట్టించిందని ప్రధాని మోదీ విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో నెట్టిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఏపీలో మద్యనిషేధమని చెప్పి ఈ వైసీపీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. అలా అధికారంలోకి వచ్చి.. అనంతరం మద్యం సిండికెట్‌గా తయారయ్యారని విమర్శించారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో అవినీతి జెట్ స్పీడ్‌లో పరిగెత్తిందన్నారు. మూడు రాజధానులు చేస్తామని.. ఒక్కటి కూడా నిర్మించలేదని తెలిపారు. అయితే మూడు రాజధానుల పేరుతో వైసీపీ లూటీ చేసిందని మోదీ ఆరోపించారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి ఆర్థిక నిర్వహణ తెలియదన్నారు. అయితే వైసీపీకి అవినీతి నిర్వహణ తప్ప.. రాష్ట్ర ఆర్థిక నియంత్రణ మాత్రం అంతగా తెలియదని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్ర ఖజానాను ఈ వైసీపీ ప్రభుత్వం ఖాళీ చేసిందని మండిపడ్డారు. రాజధాని అమరావతి నిర్మాణానికి

➤ మిగతా 2వ పేజిలో..

### కిషన్ రెడ్డిని ఓడిస్తేనే

## తెలంగాణకు మేలు

- కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు అండ
- దానం గెలిస్తే కేంద్రమంత్రిని చేయిస్తా
- సికింద్రాబాద్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మే6**(అక్షరంన్యూస్)
కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి ఒరగబెట్టిందేమీ లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కనీసం సొంత నియోజకవర్గానికి కూడా సేవలచేయలేదన్నారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు రావడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ కు మద్దతుగా అంబర్‌పేటలో రోడ్ షో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి అయిందన్నారు. గత కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్

➤ మిగతా 2వ పేజిలో..



### రాష్ట్ర వ్యాప్తంగా హోమ్,

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

**ప్రశాంతంగా కొనసాగుతున్న హోం ఓటింగ్ .. పరిశీలించిన సిఇవో వికాస్ రాజ్**

**హైదరాబాద్, మే6** (అక్షరంన్యూస్)
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హోమ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా హోం ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నప్పటికీ.. పోస్టల్ బ్యాలెట్ మాత్రం కొంత మందకోడిగా సాగుతుంది. ఇక పోలింగ్ నిర్వహణ కోసం దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎలక్షన్ కమిషన్ చెప్తోంది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామంటోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామంటుంది. ఎన్నికల నిర్వహణలో మూడు లక్షల మంది పోలింగ్ సిబ్బంది పాల్గొంటున్నారని పేర్కొంది. ఎన్నికల విధుల్లో ఉన్నవారు దాదాపు 2,40,000 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం అప్లై చేసుకున్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా హోమ్ ఓటింగ్ వేయడానికి 24,000 మందికి పైగా అప్లై చేసుకుంటే 23 వేల మందికి మాత్రమే అవకాశం కల్పించింది ఎలక్షన్ కమిషన్. మరో వెయ్యి మందికి వివిధ కారణాలవల్ల తిర్కరించినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ హోమ్ ఓటింగ్ ప్రక్రియ ఎలా సాగుతుందో ఫీల్డ్ విజిట్ చేస్తున్నారు సిఈఓ వికాస్ రాజ్. ఇందులో భాగంగా

➤ మిగతా 2వ పేజిలో..

### ఎన్నికలయ్యాక ఇందిరమ్మ

## ఇళ్లకు ముగ్గు

- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- బిజెపి, బిఆర్ఎస్‌లతో దేశానికి ప్రమాదం
- మధిరలో ప్రచారంలో డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం, మే6** (అక్షరంన్యూస్)
ఎన్నికల ముందు తాము ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచడం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు

➤ మిగతా 2వ పేజిలో..

## కరీంనగర్‌లో కాంగ్రెస్ పోటీయే కాదు

**బిజెపితోనే మనకు పోటీ .. కష్టపడితే గెలుపు మనదే: కెటిఆర్**

**రాజన్న సిరిసిల్ల, మే6**(అక్షరంన్యూస్)
కరీంనగర్‌లో మనకు కాంగ్రెస్‌తో పోటీ లేదు.. బీజేపీతోనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. చిన్నచిన్న మనస్పర్థలు పక్కనపెట్టి పని చేస్తే వినోద్ కుమార్ భారీ మెజార్టీతో గెలుస్తారు.. మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని తంగళ్లపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. మోడీ 2014 లో ఎన్నో హామీలు ఇచ్చి గద్దెనెక్కిండు. అదే ఏడాది బీఆర్ఎస్

➤ మిగతా 2వ పేజిలో..

## కిషన్ రెడ్డిని ఓడిస్తేనే తెలంగాణకు మేలు

**మొదటిపేజీ తరువాయి...** కు ఓఆర్ఆర్, ఫార్మా పరిశ్రమలు వచ్చాయన్నారు. గతంలోనే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు తీసుకువచ్చామని చెప్పారు. ఇకపై అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటలోనే బతుకమ్మ నిర్వహిస్తామని తెలిపారు. మరోసారి కిషన్ రెడ్డి ఎంపీ అయితే ఉపయోగం లేదని.. దానం నాగేందర్ ను లక్ష మెజార్టీతో గెలిపిస్తే కేంద్రమంత్రిని చేసే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు . మోదీ గ్యారెంటీకి వారెంటీ అయిపోందని, రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారని జోస్యం చెప్పారు. అప్పుడే దేశానికి విముక్తి అన్నారు. ఈ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి కర్రుకాల్చి వాత పెట్టాలని రేవంత్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో గుజరాత్ వర్సెస్ తెలంగాణ రాజకీయాలు నడుస్తున్నాయని విమర్శించారు. ఈ ఎన్నికల్లో గుజరాత్ మోదీని ఓడించి, తెలంగాణ ఇచ్చిన రాహుల్ గాంధీని గెలిపించి కాంగ్రెస్ సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్ – బీజేపీ పార్టీలు ఒక్కటయ్యాయని ఆరోపించారు. ఈ ప్రచారంలో దానం నాగేందర్, విహన్మంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో కాంగ్రెస్ పోటీయే కాదు

**మొదటిపేజీ తరువాయి...** కూడా అధికారంలోకి వచ్చింది. ఈ పదేళ్లలో ఏం పనులు చేసినవ్ అని అడిగితే సాయంత్రం దాకా లెక్క చెబుతా. రైతులు, నేతన్నలు, వృద్ధులకు చేసిన మంచి పనులు?అభివృద్ధి పనులు ఎన్నో చేసినం అని చెబుతా. మరి బీజేపోళ్లకు ఎందుకు ఓటు వేయాలో ఒక్క కారణం చెప్పు బండి సంజయ్. ఒక్క పైసా పని చేయకుండా మేము గుడి కట్టినం అంటారు. గుడి కట్టుడు ఒక్కటే ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ కట్టలేదా యాదాద్రి. దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నామా? కేసీఆర్ కాళేశ్వరం లాంటి ఆధునిక దేవాలయం కట్టిండు. రిజర్వాయర్లు, చెరువులు, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేసిండు. వాటికి కూడా మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, రాజరాజేశ్వర సాగర్, కొండ పోచమ్మ సాగర్ అని దేవుళ్ల పేరు పెట్టిండు. మిడ్ మానేరులో సముద్రాన్ని తెచ్చినట్టు నీళ్లతో నింపిండు. మరి దేవుళ్లకు ఇంత సేవ చేసిన కేసీఆర్‌కు ఓటు వేయాల్నా? వద్దా? అనేది ఆలోచించుకోవాలని కేటీఆర్ సూచించారు. ల్గ÷తుల ఆదాయం డబుల్, ప్రతి ఇంటికి నల్లా, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, బు÷–లలెట్ ట్రైన్, రూ. 15 లక్షలు అన్నాడు మోడీ. ఒక్కటన్నా అయ్యిందా? అదే కేసీఆర్ సిరిసిల్ల, కరీంనగర్ పరిధిలో ఎన్నో పనులు చేసిండు. మరి ఏమీ చేయని మోడీకి ఓటు వేద్దామా? చిన్న చిన్న కారణాలతో కేసీఆర్‌కు ఓటు వేయకుండా ఉందామా? మోడీ ఈ దేశానికి చేసిన అతి పెద్ద మోసం?మొత్తం ధరలు పెంచటం. మోడీ ప్రధాని అయినప్పటికి ఇప్పటికీ క్రూడ్ ఆయిల్ ధర 16 డాలర్లు తగ్గింది. మరి క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన తర్వాత కూడా పెట్రోల్, డిజీల్ ధరలు ఎందుకు పెరిగినయ్. ప్రజల ముక్కు పిండి రాష్ట్రాలకు వాటా దక్కకుండా సెస్ వేసి రూ. 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. 34 శాతం పన్ను అదనంగా వేసి మన దగ్గర నుంచి 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. ఏం చేసినవయ్యా ఆ పైసలు అంటే జాతీయ రహదారులు కట్టినా అంటాడు. మరి టోల్ ఎందుకు వసూల్ చేసినవంటే చెప్పడు. రూ. 30 లక్షల కోట్ల నుంచి అదానీ, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు రూ. పద్నాలుగున్నర లక్షల కోట్లు రుణమాఫీ చేసిండు. నేను చెప్పింది తప్పని బండి సంజయ్ నిరూపిస్తే నా రాజీనామా ఆయన చేతిలో పెడతా అని కేటీఆర్ సవాల్ విసిరారు.

## ఎన్నికలయ్యాక ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు

**మొదటిపేజీ తరువాయి...** అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగియగానే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తారని శుభవార్త చెప్పారు. గత ప్రభుత్వంలో ఆసరా పింఛన్లు 20వ తేదీన వచ్చేవని, కాంగ్రెస్ ప్రభుత్వంలో చేయూత పెన్షన్లు మొదటి వారంలోనే వృద్ధులు, వికలాంగుల బ్యాంకు ఖాతాల్లో జమవుతున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ కు వేసే ఓటు వృథా అని, ఆ పార్టీ అక్కడ లేదు, ఇక్కడ లేదు కానీ గులాబీ శ్రేణులు ఓట్లు ఎందుకు అడుగుతున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికలు మనందరి భవిష్యత్తుకు సంబంధించినవని, బిజెపి వల్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందన్నారు. ఇది చాలా చిన్నదిగానే కనిపించొచ్చు... కానీ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడితే మన ప్రాథమిక హక్కులు కోల్పోతాం అన్నారు. రేపు ప్రజాస్వామ్యం లేకపోతే నాయకులు గ్రామాలకు రారు, ఓట్లు అడగరు, నియంత పాలన కొనసాగుతుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గులు పోస్తామన్నారు. మధిర నియోజకవర్గము చింతకాని మండల కేంద్రం కార్నర్ మీటింగ్ లో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని అన్నారు. దేశ సంపద, వనరులు ఈ ప్రాంతం వారికే చెందాలనే లక్ష్యంతో రాహుల్ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని పేర్కొన్నారు. దేశ సంపదను ప్రధాని మోదీ తన మిత్రులైన అంబానీ, అదానీ, బడా వ్యాపారులకు దోచి పెడతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. న దేశానికి స్వాతంత్రం తెచ్చింది, రాజ్యాంగాన్ని నిర్మించింది, రిజర్వేషన్లు తెచ్చింది, బ్యాంకుల జాతీయకరణ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాలంటే, మన దేశ ఆస్తులు, వనరులు రక్షించుకోవాలంటే ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఖమ్మం జిల్లాలో ఒకప్పుడు కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య హోరాహోరీ ఉండేది. ఇప్పుడు మూడు పార్టీలు ఏకమయ్యాయి, తెలుగు తమ్ముళ్లు మద్దతు సైతం ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మరో పార్టీ లేదన్నారు. ఎన్నికల్లో అన్ని ఓట్లు ఏకపక్షంగా కాంగ్రెస్ అభ్యర్థికి పడాలన్నారు. గత పాలకుల్లాగ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర సంపాదన దోచుకోవడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర సంపదను దోచుకుని అమెరికా, సింగపూర్ లో పెట్టుబడులు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే రైతులు బాగుపడ్డారని.. నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, ఎస్సారెస్పీ, కోయిల్ సాగర్, కడెం, దేవాదుల ఎత్తిపోతల పథకాలను నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వాలు అని భట్టి విక్రమార్క గుర్తు చేశారు. కేసీఆర్ మాటలు దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ సర్కార్ కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు కుప్ప కూలిందని, లక్ష కోట్ల ప్రజల సొమ్ము నీళ్ల పాలు అయిందన్నారు. రైతులకు విత్తనాల పంపిణీ, వారికి నష్టపరిహారం కూడా చెల్లించి ఆదుకున్నట్లు తెలిపారు. కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే రిజర్వేషన్లు పోతాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం దేశ సంపదను పంచుతామని రాహుల్ చెప్పారు. కుల గణనకు సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసినట్లు గుర్తుచేశారు.

# ఆర్థిక నిర్వహణలో వైకాపా విఫలం

**మొదటిపేజీ తరువాయి...** రూ. 15 వేల కోట్లు ఇవ్వాలని కేంద్రం భావించిందని.. కానీ కేంద్ర నిధులను ఈ వైసీపీ సర్కారు అందుకో లేకపోయిందన్నారు. పోలవరానికి కేంద్రం రూ.15 వేల కోట్లు ఇచ్చిందని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. అయితే ఈ వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిగా ఆపేసిందన్నారు. మోదీ గ్యారెంటీ.. బాబు నాయకత్వం, పవన్ విశ్వాసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమని ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిభావంతులైన యువతకు నెలవని మోదీ అభివర్ణించారు. అలాంటి రాష్ట్రంలో వైసీపీ పాలనలో అభివృద్ధి సున్నా.. అవినీతి మాత్రం వంద శాతమని మోదీ చమత్కరించారు. ఆంధప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే.. డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమన్నారు. కేంద్ర ప్రాజెక్టులను సైతం ఈ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఇక కాంగ్రెస్ పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా సూచించారు. కాంగ్రెస్ పార్టీ తన 10 ఏళ్ల పాలనలో దేశాన్ని అథోగతి పాలు చేసిందని మోదీ గుర్తు చేశారు. అయితే ఈడీ ఈడీ అంటూ ఇండియా కూటమి ఒకటే గగ్గోలు పెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద గుట్టల కొద్దీ నగదు బయట పడుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద దొరికిన నగదును మిషన్లు సైతం లెక్క పెట్ట లేకపోతున్నా యన్నారు. ఇక జార్ఖండ్‌లోని కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద కట్టలకొద్దీ నగదు దొరికిందని మోదీ తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్లలోనే ఎందుకు గుట్టలుగా నగదు దొరుకుతోందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రశ్నించారు. అయితే ఈ గుట్టల కొద్దీ దొరుకుతున్న నగదుపై ఆ పార్టీ రాకుమారుడు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు దోచుకున్న నగదును పేదలకు ఎలా పంచాలో ఆలోచిస్తున్నామన్నారు.అయోధ్య రాముడి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ బహిష్కరించిందని మోదీ గుర్తు చేశారు. అయితే సమస్యలను అవకాశాలుగా మార్చుకోవచ్చు.. అదీ ఓటు ద్వారా మాత్రమే సాధ్యమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం వేమగిరిలో జరిగిన కూటమి బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీని శాలువా కప్పి సన్మానించిన పవన్ కళ్యాణ్.. ప్రధానికి పాదాభివందనం చేశారు. అలా చేయవద్దని పవన్ కు మోదీ సూచించారు. అంతకుముందు మోదీని సన్మానించిన టీడీపీ నేత లోకేశ్.. ఆయనకు వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఏపీ ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టింది. కేంద్ర ప్రభుత్వం పోలవరం కోసం రూ.15 వేల కోట్లు ఇచ్చింది. అయినా వైసీపీ ప్రభుత్వం పోలవరం పనులు పూర్తి చేయలేదు. ఇప్పుడు రైతులు నీళ్ల కోసం తిప్పలు పడుతున్నారు. పంటకు సరైన మద్దతు ధర కూడా దొరకడం లేదు‘ అని మోదీ అన్నారు. జూన్ 4 తర్వాత ఎన్డీఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అన్ని సమస్యలను దూరం చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ రామచంద్రుడి పాత్రను సినిమాల్లో పదే పదే ధరించి ఆ రూపాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లగలిగారు. ఇటు బీజేపీ అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించగలిగింది. కాంగ్రెస్ పార్టీ మాత్రం దాన్ని బహిష్కరించింది. ఈసారి ఏపీకి మోదీ గ్యారంటీ ఉంది.. చంద్రబాబు నాయకత్వమూ ఉంది. ఇంకా పవన్ కల్యాణ్ విశ్వాసమూ ఉంది. రాజమండ్రి నుంచి డి. పురందేశ్వరి, నరసాపురం నుంచి భూపతి రాజు శ్రీనివాస వర్మ, కాకినాడ నుంచి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ఏలూరు నుంచి పుట్టా మహేశ్ యాదవ్, అమలాపురం నుంచి గంటి హరీశ్ మాధుర్ ను ఎంపీ అభ్యర్థులుగా గెలిపించండి. వీరికి భారీ మెజారిటీ గెలిపించండి. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను కూడా గెలిపించి ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ పరుగులుపెట్టేలా ఆశీర్వదించండి‘ అని ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు, పురంధేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనుల కోటా పెంచుతాం

**మొదటిపేజీ తరువాయి...** ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు చెబుతున్నారని ఆయన అన్నారు. ఈ కారణంగానే 400కి మించి సీట్లు కావాలంటూ బిజెపి నాయకులు నినాదాలు ఇస్తున్నారని, అయితే 400 మాట అటుంచి కనీసం 150 సీట్లు కూడా ఆ పార్టీకి రావని ఆయన జోస్యం చెప్పారు. రిజర్వేషన్లు తొలగిస్తామని వారు అంటున్నారని, కాని 50 శాతానికి మించి మీకు రిజర్వేషన్లు పెంచుతామని తాను ఈ వేదిక నుంచి హామీ ఇస్తున్నానని రాహుల్ తెలిపారు. పేదలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలకు అవసరమైన మేరకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఆదివాసీలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన వార్తలను మీడియా చూపించదని ఆయన ఆరోపించారు. మీ పిల్లలను అత్యాచారం చేస్తారు..మీ భూమిని లాక్కుంటారు..కాని మీడియా ఈ వార్తలను రాయదు. ఇందుకు కారణం ఉంది. ఈ మీడియా కంపెనీలలో ఆదివాసీలు లేరు అని రాహుల్ ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వాన్ని 90 మంది బ్యూరోక్రాట్లు నడుపుతున్నారని ఆయన చెప్పారు. బ్జడెట్‌లను వారే పంపిణీ చేస్తారు. 90 మందిలో ఒకరే ఆదివాసీ. ముగ్గురు వెనుకబడిన తరగతులకు చెందిన వారు. దళిత వర్గాలకు చెందిన వారు ముగ్గురు. మీకు చెందిన వారు మీడియాలో కాని కార్పొరేట్ ప్రపంచంలో కాని లేరు. దీన్ని మార్చాలని మేము భావిస్తున్నాము. అందుకే కులగణన, ఆర్థిక సర్వే జరిపించాలని నిర్ణయించుకున్నాము అని రాహుల్ తెలిపారు. రైతులకు వారి పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, రుణ మాఫీ చేస్తామని ఆయన వాగ్దానం చేశారు. తాము ఇస్తున్న హామీలు ఇవేనని, వీటితో మీ జీవితాలు మార్చివేస్తామని ఆయన ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల నాలుగవ దశలో మే 13న రత్లాంలో పోలింగ్ జరగనున్నది. ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి కాంతిలాల్ భూరియా పోటీ చేస్తుండగా బిజెపి తరఫున అనితా నగర్ సింగ్ చౌహాన్ పోటీ చేస్తున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా హోమ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

**మొదటిపేజీ తరువాయి...** పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని పరిశీలించడానికి హైదరాబాద్ అబిడ్స్?లో ఉన్న ఓ పాఠశాలలో ఫెసిలిటేషన్ సెంటర్స్?ను సందర్శించి స్టాం÷–రగ్ రూమ్, డేటా ఎంట్రీ, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఎంతమంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ చేశారని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగుల కోసం వారు ఇచ్చిన ఆప్షన్ ప్రకారం పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మే 3 నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల వారిగా ఈవీఎం రాండమైజేషన్ జరిగిందని, బ్యాలెట్ కమిషనింగ్ ప్రక్రియ మొదలు అయిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు త్రాగునీరు, షెడ్స్, మెడికల్ బృందాలు, షామియాన, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశించామన్నారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో ఓటర్లు ఎవ్వరికీ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివారం వరకు హోమ్ ఓటింగ్ 50 శాతం కంటే ఎక్కువగా పూర్తయిందని తెలిపారు. ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తప్పకుండా ఇంటి నుండి ఓటు వేసేందుకు ముందుకు రావాలని సూచించారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా ఫేసిలిటెషన్ సెంటర్లును ఏర్పాటు చేశారు. అదే విధంగా హోం ఓటింగ్ ప్రక్రియా కూడా కొనసాగుతుందని ఇప్పటి వరకు రెండు పార్లమెంట్ నియోజకవర్గాలతో పాటుగా కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోస్టల్ బ్యాలెట్ కూడా వినియోగిచుకుంట్లు తెలిపారు. హోమ్ ఓటింగ్?లో ఆదివారం నాటికి 571 ఓటర్లకుగానూ 479 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడానికి స్వీప్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించేందుకు విశేష కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల రోజు ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు పోలింగ్ స్టేషన్?లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఓటు ప్రజాస్వామ్యం మనుగడకి వారి వారి బాధ్యతను గుర్తు చేస్తుందని జిల్లా ఎన్నికల అధికారి అన్నారు.

# నేడు మూడోదశ ఎన్నికలు

**మొదటిపేజీ తరువాయి...** నాలుగు, బీహార్‌లో ఐదు, ఛత్తీస్‌గఢ్‌లో ఏడు, గోవాలో రెండు, గుజరాత్‌లో 26, కర్ణాటకలో 14, మధ్యప్రదేశ్‌లో 8, మహారాష్ట్రలో 11, ఉత్తరప్రదేశ్‌లో 10, పశ్చిమ బెంగాల్‌లో 4 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే జమ్మూ కాశ్మీర్‌లో ఒకటి, దాద్రా నగర్ హవేలీ, డామన్ దయ్యూలో రెండు స్థానాల్లో పోలింగ్ జరగనుంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలు మోహరించాయి. మూడో దశలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ నేత, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కాంగ్రెస్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్, ఎన్సీపీ (ఎస్పీ) నేత, శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ సతీమణి సునేత్రా పవార్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి వంటి ప్రముఖులు ఎన్నికల బరిలో ఉన్నారు.ఇప్పటి వరకు రెండు దశల్లో పోలింగ్ ముగిసింది. ఏప్రిల్ 19న జరిగిన తొలి విడత పోలింగ్‌లో 66.14 శాతం, ఏప్రిల్ 26న జరిగిన రెండో విడతలో 66.71 శాతం ఓటింగ్ నమోదైన విషయం తెలిసిందే. అస్సాంలోని ధుబ్రి, కోక్రార్ఝర్, బార్పేట, గౌహతి, బీహార్‌లోని ఝుంజర్‌పూర్, సుపాల్, అరారియా, మాధేపురా, ఖగారియా, ఛత్తీస్‌గఢ్: జంజ్‌గిర్–చంపా, కోర్బా, సుర్గుజా, రాయ్‌ఘర్, బిలాస్‌పూర్, దుర్గ్, రాయ్‌పూర్, దాద్రా నగర్ హవేలీ, డామన్ దయ్యూ,గోవా: ఉత్తర గోవా, దక్షిణ గోవా, గుజరాత్: కచ్, బనస్కాంత, పటాన్, మహేసన, సబర్కాంత, గాంధీనగర్, అహ్మదాబాద్ ఈస్ట్, అహ్మదాబాద్ వెస్ట్, సురేంద్రనగర్, రాజ్‌కోట్, పోర్ బందర్, జామ్‌నగర్, జునాగఢ్, అమ్రేలి, భావ్‌నగర్, ఆనంద్, ఖేడా, పంచమహల్, దాహోద్, వడోదర, ఛోటా ఉదయపూర్, భరూచ్, బర్డోలీ , నవ్సారి, వల్సాద్, కర్ణాటక: చిక్కోడి, బెల్గాం, బాగల్‌కోట్, బీజాపూర్, గుల్బర్గా, రాయచూర్, బీదర్, కొప్పల్, బళ్లారి, హావేరి, ధార్వాడ్, ఉత్తర కన్నడ, దావణగెరె, షిమోగా,మధ్యప్రదేశ్: గుణ, సాగర్, విదిష, మోరెనా, భింద్, గ్వాలియర్, భోపాల్, రాజ్‌గఢ్, బేతుల్,మహారాష్ట్ర: బారామతి, రాయగడ, ధరాశివ్, లాతూర్, షోలాపూర్, మాధా, సాంగ్లీ, రత్నగిరి–సింధుదుర్గ్, కొల్హాపూర్, హత్కనాంగ్లే,ఉత్తరప్రదేశ్: సంభాల్, హత్రాస్, ఆగ్రా ఫతేపూర్ సిక్రి, ఫిరోజాబాద్, మెయిన్‌పురి, ఎటా, బదౌన్, అంబాలా, బరేలీ.,పశ్చిమ బెంగాల్: మాల్దా సౌత్, జంగీపూర్, మాల్దా నార్త్, ముర్షిదాబాద్ స్థానాలకు మంగళవారం పోలింగ్ జరుగనుంది.

## రాముడిపై అద్దంకి అనుచిత భాషణ

**హైదరాబాద్, మే6 :** హిందువులు, శ్రీరాముడిపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు చేయడంతో ఇప్పుడవి తీవ్ర దుమరాం రేపుతున్నాయి. రాముడు మీ చిన్నాయనా, సీత మీ చిన్నమా అంటూ చేసిన వ్యాఖ్యలపై హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. ఆదిలాబాద్‌లో జరిగిన రాహుల్ గాంధీ సభలో అద్దంకి ప్రసంగించారు. తెలంగాణలో తాము హిందువులం, హిందువులం అని అంటున్నారని, రాముడు మీకు చిన్నాయనా? సీత మీకేమైనా చిన్నమ్మనా మీరేమైనా రాముడి వంశంలో పుట్టారా? అని అద్దంకి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హిందూ మతం ఎప్పుడు పుట్టిందో తెలియదు, రాముడు ఏం చేశాడు వీరికి తెలియదంటూ అద్దంకి ఎద్దేవా చేశారు. దీంతో అద్దంకిపై బిజెపి శ్రేణులు, ఆర్ఎస్ఎస్ వాదులు మండిపడుతున్నారు. హిందువులను కించపరిచినందుకు అద్దంకిపై చర్యలు తీసుకోవాలంటూ హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పార్లమెంటు ఎన్నికల సమయంలో దయాకర్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో కలకలం సృష్టిస్తున్నాయి. హిందూ వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని బిజెపి విమర్శలు చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ వ్యాఖ్యలతో కాంగ్రెస్‌ను ఇరకాటంలోని పడేసినట్టుగా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలావుంటే కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ అమిత్ షా నువ్వు రిజర్వేషన్లు ఎత్తివేస్తానని చెప్పలేదా అని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తే బిజెపిని పాతాళానికి తొక్కుడే అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అద్దంకి సవాల్ విసిరారు.అమిత్ షా తెలంగాణకు వచ్చి రాజ్యాంగాన్ని రద్దు చేస్తానని అంటున్నారని ఆయన మండిపడ్డారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తావా అంటూ పౌరుషపదజాలంతో అద్దంకి మాట్లాడారు. అలాగే అద్దంకి దయాకర్ ప్రధాని మోడీపై కూడా విరుచుకుపడ్డారు. మోడీ భార్యను కూడా ఏలుకోలేనోడు దేశాన్ని ఎలా ఏలగలడంటూ విమర్శలు చేశారు.

## బీఆర్ఎస్ పార్టీలో నుండి 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక..



ఖమ్మం/తల్లాడ మే 6 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం-వెగన్నపేట పంచాయతీ (గూడూరు) గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దీవిల రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో తల్లాడ బీఆర్ ఎస్ పార్టీ ఉప అధ్యక్షులు ఎక్కిరాల సుదర్శనరావు బీఆర్ఎస్ పార్టీ కు రాజీనామా చేసి ,కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరి వెంట 30 కుటుంబాలు బీఆర్ ఎస్ పార్టీ కు పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీకి ఆహ్వానించారు..డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రాబొయ్యే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీ రావాలి అని వారు తెలిపారు, ప్రతి ఒక్కరు పార్టీ కోసం కలిసి కట్టుగా పనిచెయ్యాలి అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి సన్మానం



మద్నూర్ /మే 06(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని మల్లెల శివాకేతన 9.8 గ్రేడ్ సాధించి ప్రతిభ చాటుకోవడం జరిగింది. సోమవారం రోజున 10వ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని శివాకేతన కు మండల బి. ఆర్. ఎస్. పార్టీ ప్రధాన కార్యదర్శి గోవింద్ శాలువా, పుష్పగుచ్ఛం, మిఠాయి తినపించి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. శివాకేతన మాట్లాడుతూ ఇష్టం, కష్టపడి, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను క్రమశిక్షణ తో వినడంతో పాటు ఇంటి వద్ద అభ్యాసం చేయడం మూలంగా అత్యధిక మార్కులు సాధించడం పట్ల సంతోష వ్యక్తం చేయడం జరిగింది. ఆదర్శ పాఠశాల (మోడల్ ) స్కూల్ విద్యార్థిని 9.8 గ్రేడ్ సాధించడం పట్ల మండల వాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గోవింద్, గంగాధర్, బి. ఆర్. ఎస్. పార్టీ మండల యుత్ అధ్యక్షుడు సచిన్ పటేల్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఓబులు సీతారాం రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా..

**కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక..**



ఖమ్మం/తల్లాడ మే 6 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం-లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు,మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో సుమారు బీఆర్ఎస్ పార్టీ నుండి 50 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ,తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీకి ఆహ్వానించారు..డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రాబొయ్యే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీ రావాలి అని వారు తెలిపారు, ప్రతి ఒక్కరు పార్టీ కోసం కలిసి కట్టుగా పనిచెయ్యాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాంగ్ రూట్ కు చెక్ పెట్టాల్సిందే..



మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్పెషల్ డ్రైవ్

శేరిలింగంపల్లి మే6 అక్షరం క్రైమ్ ప్రతినిధి మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ ఆద్వర్యంలో తన యొక్క సిబ్బంది తో రాంగ్ రూట్ లో వాహనాలు నడిపే ప్రదేశాలు అయిన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విఎన్ఆర్ కాలేజీ దగ్గర రాంగ్ రూట్ లో నడిపిన (10) ద్విచక్ర వాహనాలను పట్టుకొని బాచుపల్లి పోలీస్ స్టేషన్, మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి లో గల హెచ్డిఎఫ్సి యు టర్న్, లేబర్ అడ్డ దగ్గర రాంగ్ రూట్ లో నడిపిన (12) ద్విచక్ర వాహనాలను పట్టుకొని మియాపూర్ పోలీస్ స్టేషన్ యందు కేసు నమోదు చేయడం జరిగింది. స్పెషల్ డ్రైవ్ లో ఎస్ఐపి సుభాష్, ఎస్ఐపి మల్లేశ్వర్, ఎస్ఐపి నవీన్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. వాహదారులకు మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వారి తరుపున విజ్ఞప్తి ఏమనగా రాంగ్ రూట్ లో ప్రమాదకరంగా, నిర్లక్షంగా వాహనాలు నడిపి, సరైన మార్గంలో వాహనాలు నడిపే వారికి అసౌకర్యం కలిగించవద్దని మా మనవి.

## వికలాంగులపిల్లలకు స్కూల్ బాగ్స్, పండ్లు పంపిణీ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 6:

నవభారతి మండల సమాఖ్య రఘునాథపల్లి ఆద్వర్యంలో నైబర్ హుడ్ సెంటర్ లో వికలాంగుల పిల్లల సమక్షంలో సెర్ప్ -డిఆర్డిఏ జనగామ ఏపీఎం (హెచ్ఆర్) ఎస్.క్రిష్ణవేని కూతురు మౌన పుట్టినరోజు జరుపుకోవడం జరిగింది. నైబర్ హుడ్ సెంటర్ లో ఉన్న వికలాంగులైన 30మంది పిల్లలకు స్కూల్ బాగ్స్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎస్.క్రిష్ణవేణి మాట్లాడుతూ తన కుతూరు పుట్టినరోజు మీలాంటి మంచి మనసున్న, కల్మషం లేని పిల్లల అందరితో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈకార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు, ఎం.లక్ష్మీ, సీసీలు ఎం.జంపయ్య ,ఎం.రీనావతి, జి.భాగ్యలక్ష్మి, ఎంఎస్ఏ. టీ.రాజమహేశ్వర్ రెడ్డి, ఆక్టివిస్ట్, డి. రేణుక, సీఆర్పీ. జి.లలిత తదితరులు పాల్గొన్నారు.

## మాటకు కట్టుబడి ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు.**



పెద్దపల్లి/ కమాన్పూర్/ మే6/ అక్షరం న్యూస్: మాటకు కట్టుబడి ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రథమ కర్తవ్యం అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. సోమవారం మండలంలోని జూలపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 5 గ్యారంటీలలో ముఖ్యమైన హామీలను అమలు చేయడం జరిగిందని, పార్లమెంటు ఎన్నికల అనంతరం మరో పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. పెద్దపెల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శేవ్వ శంకరయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు భూస తిరుపతి యాదవ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జంగిలి కుమార్, మాజీ ఎంపిటిసి బొల్లంపల్లి తిరుపతి గౌడ్, మారబోయిన ముత్యాలు, చొప్పరి శ్రీకాంత్, చొప్పరి సంతోష్, బండి లక్ష్మణ్, ఓరగంటి రమణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగదు పట్టివేత



కరీంనగర్/సైదాపూర్,మే06(అక్షరం న్యూస్):మండలంలోని ఎలబోతరం గ్రామంలో హుజురాబాద్ రూరల్ సీఐ వెంకట్,సైదాపూర్ ఎస్ఐ ల ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా రూపాయలు ఒక లక్ష ఇరువై ఎనిమిది వేల రూపాయలు బెజ్జంకి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి నుండి పట్టుకున్నట్లు ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు.ఇట్టి నగదును ఎఫ్ ఎస్ టీ సిబ్బంది కి అప్పజెప్పినట్లు ఎస్ఐ తెలిపారు.ఇక్కడ పోలీసులు పాల్గొన్నారు.

## పాలకుర్తి బసంత్ నగర్ లో ఉపాధి హామీ కూలీల వద్ద ఎమ్మెల్యే ప్రచారం



జ్యోతి నగర్ మీ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :-పాలకుర్తి, బసంత నగర్ గ్రామాలల సోమవారం ఉదయం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి మద్దతుగా వారి గెలుపు కోసం ఉపాధి హామీ కూలీలను మరియు గ్రామాల ప్రజలను కలిసి ప్రచారం నిర్వహించారు. మే 13 వ తేదిన కాంగ్రెస్ పార్టీ చేతుగుర్తుకు ఓటు వేయాలని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ కోరారులిపాలకుర్తి లిఫ్ట్ ఈరిగేషన్ పత్తిపాక రిజర్వాయర్ కుక్కలాగూడూర్ బండలవాగు కోసం 350కోట్లతో అభివృద్ధి చేస్తాం రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు బి.ఆర్.ఎస్ నాయకులు ప్రజలను నిండా ముంచారని అదేకాకుండా ఇప్పుడు ఎ మొహం పెట్టుకొని ఓట్లు అడగడానికి ప్రజల వద్దకు తిరుగుతున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు..ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం హామీ ఇచ్చారువర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తాం అని అన్నారు.మనాలి ఠాకూర్ పాలకుర్తి మండల నాయకులు ఉపాధి హామీ కూలీలు, రైతులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి



బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి .

నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి/మే 6 (అక్షరం న్యూస్) బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ను పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి .సోమవారం మండల పరిధిలోని గట్టునెల్లికుదురు.గట్టురావిపాకుల.గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలు దగ్గర వెళ్లి కారు గుర్తు కు ఓటు వేసి ప్రవీణ్ కుమార్ ను పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.అనంతరం ఇంటింటికి వెళ్లి ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాల హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిందని విమర్శించారు .రాబోయే రోజుల్లో పార్లమెంట్లో హక్కుల కోసం పోరాడే వ్యక్తి విద్య వంతుడు మాజీ ఐపీఎస్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అర్థం రవి , తిమ్మాజీపేట పండు,ఎంపీటీసీ లక్ష్మయ్య, సుబ్బయ్య, మండల నాయకులు మాధవ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీను, సుభాష్ , మాజీ సర్పంచ్ సుగుణ బాబు గౌడ్ మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, నాయకులు భీమయ్య, వెంకటేష్, దామోదర్ రెడ్డి,సత్యం,అహ్మద్, మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

శేరిలింగంపల్లి మే6 అక్షరం ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని శివమ్మా కాలనీ కి చెందిన వందల మంది కాలనీ వాసులు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీ లో జాయిన్ అవ్వడం జరిగింది. కార్యక్రమంలో సంజీవ్ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్, పాండుగౌడ్, కయిత నరసింహులు, సిద్దయ్య, జె.నరసింహులు, గిరి, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, బాలస్వామి, మహేష్, వాలి నాగేశ్వరరావు, దుర్గేష్, నవీన్ కుమార్, సతీష్, బుచ్చయ్య, కనకరావు, కె.పుష్పలత, శివలిలా, రమేశ్వరి, ప్రమీల, పుష్పలత, సబితా, నందిని, రేణుక, కృష్ణవేణి, బాలమని, సురేఖ, ద్రౌపతి తదితరులు పాల్గొన్నారు.



## సెకండ్ ర్యాంకర్ దరిపల్లి మనోజ్ కు ఘన సన్మానం..

**ఖమ్మం /తల్లాడ మే 6 (అక్షరంన్యూస్)**

మొల్లమాంభ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో జూనియర్ ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన దరిపల్లి మనోజ్ ను ఘనంగా సన్మానించారు. ఇటీవల విడుదలైన జూనియర్ ఇంటర్ ఫలితాలలో వైరా మండలం స్నానాల లక్ష్మీపురం



గ్రామానికి చెందిన దరిపల్లి సాయిబాబు, నాగమణి దంపతుల కుమారుడు ధరపల్లి మనోజ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 467/470 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా మొల్లమాంబ కుమ్మర సంఘం నాయకులు దరిపల్లి మనోజ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడదల వెంకటనారాయణ, సంగెపు వెంకటేశ్వర్లు, గుడిమెట్ల మోహన్ రావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఇనగంటి ప్రసాద్, ఇలాసాగరం వెంకటేశ్వర్లు, ఇలాసాగరం నరేష్, దరిపల్లి మధు, దరిపల్లి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మా మామగారు మాటిచ్చారంటే.. శాసనమే

**సినీ హీరో విక్టరీ వెంకటేష్ తనయ ఆశ్రిత**




ఖమ్మం /తల్లాడ మే 6 (అక్షరంన్యూస్)

ఖమ్మం:మా మామయ్య రఘురాం రెడ్డి చాలా పట్టుదల గలవారు. ఏదైనా పని మొదలుపెట్టారంటే.. 100% దానిని పూర్తి చేస్తారు. ఆయన మాటిచ్చారంటే అది..కచ్చితంగా అవుతుంది" అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి పెద్దకోడలు, సినీ హీరో విక్టరీ వెంకటేష్ తనయ ఆశ్రిత అన్నారు. సోమవారం నగరంలోని ప్రసాద్ హైట్స్ రెసిడెన్సీ అసోసియేషన్ సమావేశానికి హాజరై.. మాట్లాడారు. నిత్యం ప్రజా సేవ చేయాలని మామగారు ఆలోచిస్తున్నారని.. అందరూ ఓటు వేసి మెజారిటీ అందించాలని కోరారు.

## స్థానిక పలు సమస్యలను భట్టికి వివరించిన బీపీ నాయక్...



ఖమ్మం/ వైరా మే 6 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ని కలిసి స్థానిక మండలంలోని పలు సమస్యల పైన నివేదికను కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్ అందజేశారు. అందులో భాగంగా విద్యుత్ నూతన లైన్ల పునరుద్ధర, త్రాగునీటి సమస్యలు, పంచాయతీ పరిశుభ్రత సమస్యల పైన మరియు కొన్ని గ్రామపంచాయతీలో పశువులకు త్రాగునీటి సమస్యలను గూర్చి వివరించారు. అందుకు ప్రతిస్పందనగా ఈ విషయాల పైన వెంటనే అధికారులతో చర్చించి ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారని ఆయన తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా నిర్వహించిన పీపుల్స్ మెగా మార్చ్ సూపర్ సక్సెస్..

**బీపీ నాయక్**



ఖమ్మం /తల్లాడ మే 6 (అక్షరంన్యూస్)

బోనకల్: కమ్యూనిస్టు మరియు, టిడిపి పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపును కోరుతూ ప్రచారంలో భాగంగా బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పీపుల్స్ మెగా మార్చ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ మరియు సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి బాధ్యులు కుసుమ కుమార్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కాంగ్రెస్ నేత బిపి నాయక్లి మాట్లాడుతూ ఆనాడు మండుటెండర్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, ఆ తర్వాత అదే పంథాలో భట్టి విక్రమార్క మల్లు గారు 1400 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడంలో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. మరలా ఈ వేసవికాలంలో మండుటెండర్ల సైతం లెక్కచేయకుండా ప్రజలు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలుపుతూ నిర్వహించిన ఈ మెగా మార్చ్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు చిహ్నమని, ఇది కాంగ్రెస్ పార్టీ, మరియు మిత్రపక్షాలైన సిపిఎం సిపిఐ టిడిపి పార్టీ కార్యకర్తల ఐక్యత బలమని, ఈ ఐక్యతే భారత ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడుతుందని అన్నారు. ఆనాడు రాష్ట్రంలో నిరంకుశ నియంతృత్వ తో కెసిఆర్ పరిపాలన సాగినప్పుడు యావత్ తెలంగాణ సమాజం దీటుగా నిలబడి బానిసత్వాన్ని బొంద పెట్టిందని, ఇప్పుడు దేశంలో బిజెపి పరిపాలన కూడా వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేస్తూ, అంత్యోదయ పేరుతో పేద ప్రజలను మోసం చేస్తూ కేవలం ఆదాని, అంబానీ కుటుంబాలకు మాత్రమే ఈ దేశ సంపదను దోచిపెడుతున్నారని, ముమ్మాటికి బిజెపి ప్రభుత్వం తీవ్ర అవినీతి ప్రభుత్వం అని దాదాపు 45 లక్షల కోట్ల భారతదేశ సంపాదనను దోచేసారని, చిన్న రాష్ట్రమైన తెలంగాణ పైన ఏమాత్రం కనికరం లేకుండా విభజన హామీలల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీను కూడా గత పది సంవత్సరాల్లో నెరవేర్చలేదని, పైగా బిజెపి నేతలు అభివృద్ధి డాంబికాలు మాట్లాడుతున్నారని, ప్రధానమంత్రి పేరుతో అనేక యోజన కార్యక్రమాలు ఉన్నా కూడా అవి తెల్ల కాగితాల మీద ఉంటాయి తప్ప, పేదవాడు తలరాతను మార్చడానికి ఉపయోగపడవని చెప్పేసి కొట్టిపారేశారు. మొత్తంగా బిజెపి ప్రభుత్వ హయాంలో తెలంగాణకు గాడిద గుడ్డును ఇచ్చారని చెప్పారు. దేవుడి పేరుతో దయ్యాలు రాజకీయాలు చేస్తున్నాయని ఇలాంటి వారిని తిప్పి కొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నుండి ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో మహిళలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ గా బిఆర్ఎస్ జెండా.!

**రోడ్డు షో లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.**










శేరిలింగంపల్లి మే6 అక్షరం ప్రతినిధి చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతు కై కొండాపూర్ ఆర్టిఏ ఆఫీస్ వద్ద నిర్వహించిన రోడ్డు షో కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, జూపల్లి సత్యనారాయణ, నార్నే శ్రీనివాసరావు ఉప్పలపాటి శ్రీకాంత్, రోజాదేవి రంగారావు మంజుల రఘునాథ్ రెడ్డి, సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయి బాబా తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ...గ్రేటర్ హైదరాబాద్ లో ప్రజలు కేసీఆరే సీఎం ఉండాలని కోరుకున్నారు. అందుకే గ్రేటర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ కు ఒక్క సీటు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించటంతో జిల్లాల్లో ప్రజలు కాస్త ఆగమయ్యారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండే అని అనుకునేటోళ్లకు మంచి ఉపాయం చెబుతా. మీరు చేయాల్సిందల్లా ఒక్కటే. 13 మే నాడు కారు గుర్తు మీద ఓటు వేయండి. 10-12 సీట్లు మాకు అప్పగించండి. 6 నెలల్లో కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు. మనసు నిండా కేసీఆర్ మీద మీకు ప్రేమ ఉంది. అందుకే వేరే పార్టీ గురించి ఆలోచన చేయకండి. అరచేతిలో వైకుంఠం చూపించి...మోచేతి కి బెల్లం పెట్టినట్లు చేసిన్రు.మహిళలకు రూ. 2500 రాలే, పింఛన్ రాలే, స్కూటీ లు రావు, తులం బంగారం రాదు. కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టాలె. అప్పుడే పిచ్చి వాగుడు వాగుతున్న రేవంత్ రెడ్డికి బుద్ధి వస్తది. 2014 బడే భాయ్ ఎన్ని హామీలిచ్చిండు. రూ. 15 లక్షలు అకౌంట్లో వేస్తా అన్నాడు. వచ్చినయా? ప్రతి ఒక్కరి కి ఇళ్లు, బుల్లెట్ ట్రైన్లు అన్నాడు. ఏమైనా వచ్చినయా? ఆయన పేరు నమో. అంటే నమ్మించి మోసం చేసేవాడు నరేంద్రమోడీ. పదేళ్లు హైదరాబాద్ నగరానికి ఒక్క రూపాయి సాయం చేయలేదు. శేరిలింగంపల్లిలో ఎక్కడ లేని విధంగా ఫ్లై ఓవర్లు, ఐటీ కంపెనీలు తెచ్చుకున్నాం. ఐటీఐఆర్ రద్దు చేసిండు, హైదరాబాద్ కు వరదలు వస్తే పైసా సాయం చేయలే. పరిశ్రమలు తెచ్చేందుకు సహకరించలే. బీజేపీకి ఓటు ఎందుకు వేయాలంటే...మేము గుడి కట్టినం అని అంటారు. గుడి కట్టుడు ఒక్కటే ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ కట్టలేదా యాదాద్రి. దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నామా? పేదవాడు ఏ మతమన్నది చూడలేదు. మనిషిని మనిషిగా చూసి వాళ్ల కోసం పనిచేసింది కేసీఆర్.

### పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడు మతం పేరుతో రాజకీయాలు చేయలే.

దేశంలోనే అత్యంత సామరస్యంగా ఉండే నగరాల్లో హైదరాబాద్ ఒక్కటి. కానీ ఇలాంటి హైదరాబాద్ ను ఆగం చేయాలని మోడీ భావిస్తున్నాడు. మోడీ ని 2014, 2019 లో బీజేపీ గెలుపును అడ్డుకున్నది కేసీఆర్ మాత్రమే. 2023 లో కూడా మొన్న బీజేపీ పెద్ద పెద్ద లీడర్లను ఓడించింది కూడా బీఆర్ఎస్సే. మేము బీజేపీతో కలుస్తామని రాహుల్ గాంధీ లాంటి వాళ్లు చెబుతున్నారు. వాళ్ల మాటలు నమ్మొద్దు.

మేము బీజేపీతో కలిస్తే మా చెల్లెలు 50 రోజులుగా జైల్లో ఉంటుందా? బీజేపీతో పోరాడుతున్న వారిలో కేసీఆర్, కేజ్రీవాల్, స్టాలిన్ లాంటి వారితోనే సాధ్యమవుతుంది. కాంగ్రెస్ వాళ్లతోని కానీ...రాహుల్ గాంధీతో గాని కూడా బీజేపీని ఆపడం సాధ్యం కాదు. ఒక ఆర్ఎస్ఎస్ వ్యక్తి ఈ రోజు తెలంగాణ ప్రభుత్వాన్ని నడుపుతున్నాడు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ తో నడుస్తలేడు. మొత్తం బీజేపీ కనుసన్నుల్లోనే నడుస్తున్నాడు. రేవంత్ రెడ్డి ని నమ్ముకుంటే ఒక్క హామీ కూడా అమలు కాదు. తులం బంగారం రాదు, మహిళలకు రూ. 2500 రావు, ఫించన్ రాదు, స్కూటీలు రావు. ఎమ్మెల్యే గారికి ఒక జోడి దారుని ఇవ్వండి. మీరు 10-12 సీట్లు ఇవ్వండి.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి...

**మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్...**



మహబూబాబాద్/కేసముద్రం/మే6/అక్షరం న్యూస్:-

అబద్ధపు హామీలతో రాష్ట్రంలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మానుకోట మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ అన్నారు.సోమవారం నాడు కేసముద్రం పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుగులోతు వీరు నాయక్ ఆధ్వర్యంలో మానుకోట బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపుకై మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని బూటకపు వాగ్దానాలు చేశారని విమర్శించారు.రూ.500 గ్యాస్ సిలిండర్, కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా రూ.లక్షతో పాటు తులం బంగారం,మహిళా భరోసా కింద ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడం ఏంటని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు కోతలు, రైతులకు కష్టాలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన హామీలను గాలికొదిలేసి మళ్లీ ఓట్లను దండుకోవడానికి ప్రజాక్షేత్రానికి వస్తే తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజల దృష్టిని దారి మళ్ళించడానికే ఫోన్ టాపింగ్ జరిగిందంటూ రచ్చకెక్కడం హాస్యాస్పదమన్నారు.పరిపాలన చేతకాని కాంగ్రెస్ ను గెలిపించుకుందామా,రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందామా అని ప్రశ్నించారు.మానుకోట బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవితను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించుకుందామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమోహన్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్,నీలం దుర్గేష్,కమటం శ్రీను, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,గణపారపు రమేష్,వెంకన్న, సుధాకర్,కొమ్మన్న,మిట్టగడుపుల మహేందర్,భీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు....

## కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ కు మద్దతుగా సిపిఎం ప్రచారం...



ఖమ్మం/తల్లాడ మే 6 (అక్షరంన్యూస్)

వచ్చే సోమవారం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ ను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ కోరారు. సిపిఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం, సిపిఐ బలపరిచిన ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ కు మద్దతుగా సోమవారం రమణగుట్టపై డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో వై విక్రమ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి తగిన బుద్ధి చెప్పాలని అవసరం వుంది అని, మూడో సారి బీజేపీ అధికారంలోకి వస్తే ఈ దేశం సర్వనాశనం అవుతుంది అని, ప్రజాస్వామ్య ఖూనీ అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని లక్షల కోట్ల సోమ్ము మొత్తం ప్రయివేటు వ్యక్తుల్లోకి వెళ్ళింది అని, మరోసారి బిజెపి గెలిస్తే దేశంలో ఆశాంతి వస్తుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో అన్ని మతాలు ప్రజలు ఐక్యంగా వుండాలంటే బిజెపి ను ఓడించాలని ఆయన కోరారు. ప్రభుత్వానికి సంబంధించిన ఏ సెక్టార్ ను వదలకుండా ప్రయివేటీకరణ చేశారని, రానున్న కాలంలో రిజర్వేషన్ లు కూడా వుండవని ఆందోళన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి బిజెపి కి వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. ఈ రాష్ట్రంలో బిజెపి ఎదుగుదలను కాంగ్రెస్ అడ్డుకునేందుకు ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నర్రా రమేష్, నకరేకంటి కుమారి, గుమ్మడి బిక్షం, ఎస్ కె బీబి , సత్యం, గుమ్మడి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో భారీ ఎత్తున చేరికలు



జ్యోతి నగర్ మే 6 పెద్దపల్లి జిల్లా ఆశ్రమం న్యూస్ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా గత వారం రోజులుగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు ముమ్మరమయ్యాయి. టిఆర్ఎస్ నుంచి అనేకమంది వివిధ డివిజన్ ల లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం గోదావరిఖని అశోక్ నగర్ స్వతంత్ర చౌక్ 50వ డివిజన్ కార్పొరేటర్ గంకుల లక్ష్మి తిరుపతి గౌడ్ మరియు డివిజన్ అధ్యక్షులు గుర్రం గోపి గౌడ్, ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీ గోదావరిఖని టౌన్ యూత్ అధ్యక్షులు అక్రమ్ వారితో 200 యువకులు టిఆర్ఎస్ నాయకురాలు విద్య కమిటీ చెర్మన్ పురేళ్ళ లలిత గారి తో 100మంది మహిళలు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగాన్ని మారుస్తానన్న వారిని చెప్పుతో కొట్టండి..!

- సవరణకి, మార్పుకి తేడా తెలవని దద్దమ్మలు..!
- కాంగ్రెస్ పార్టీ కొత్త గుర్తు గాడిద గుడ్డు..
- గాడిద గుడ్డుపై ఉన్న శ్రద్ధ.. ఆరు గ్యారెంటీ లపై లేదు
- ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్
- హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి పోలింగ్ ఏజెంట్ల సమావేశంలో బండి



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 06 (అక్షరం న్యూస్):

రాజ్యాంగాన్ని మారుస్తానన్న వారిని చెప్పుతో కొట్టండి అని, సవరణకి, మార్పు కి తేడా తెలవని దద్దమ్మలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ అన్నారు. సోమవారం మండలంలోని ముల్కనూరులో ఏర్పాటు చేసిన హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి పోలింగ్ ఏజెంట్ల సమావేశంలో బండి సంజయ్ ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్త గుర్తు గాడిద గుడ్డు అని, గాడిద గుడ్డు పై ఉన్న శ్రద్ధ ఆరు గ్యారెంటీ లపై లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ భస్మాసుర హస్తం పక్కనపెట్టి గాడిద గుడ్డు పట్టుకోవడంతో పార్టీ సింబల్ మారిందా అని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. 6 గ్యారంటీ ల పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. తెలంగాణలో మోడీ ఆశీర్వాదంతో మెజార్టీ సీట్లు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, బాబా సాహెబ్ అంబేద్కర్ ను ఓడించి అవమానపరిచిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. రాజ్యాంగ సవరణ అంటే చెప్పులతో కొడతా అన్న ముఖ్యమంత్రి, రాజ్యాంగాన్ని 100సార్లు సవరణ చేసిన కాంగ్రెస్ పార్టీని ఎన్నిసార్లు చెప్పుతో కొట్టాలని ధ్వజమెత్తారు. రాముని అక్షింతలను, స్వామివారి ప్రసాదాన్ని కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నేతలు అపహేళన చేశారని, వారిని ఆ దేవుడు క్షమించడని అన్నారు. రాముడు పేరు చెబితేనే కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల్లో వణుకు పుడుతుందన్నారు. ఎల్కతుర్తి, సిద్దిపేట రోడ్డుకు, కరీంనగర్, వరంగల్ రోడ్డుకు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశానని చెప్పుకొచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాన్ లోకల్ వ్యక్తి అని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆ పార్టీ నాయకులకే తెలవదని ఎద్దేవా చేశారు. ఫోన్ టాపింగ్ కేసులో ఉన్న రాధా కిషన్ తన స్టేట్మెంట్ లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెబితేనే ఫోన్ టాపింగ్ చేశానని చెప్పిన కల్వకుంట్ల కుటుంబం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నారని, ఇది జబర్దస్త్ షో కాదని అన్నారు. అనంతరం కార్యకర్తలతో రిజర్వేషన్ల రద్దు పై, దేశంలో మోడీని మూడోసారి ప్రధాని చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్,జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ మే 6 /అక్షరం న్యూస్ :భగభగ మండే ఎండలో సేవలందించే వారి కోసం దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ వారు తమ వంతు సహకారంగా మజ్జిగ ప్యాకెట్లను అందించి మరోసారి ఔదార్యాన్ని చాటుకున్నారు. గత 15 రోజుల నుండి భద్రాచలంలో అంతకంతకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను సైతం లెక్కచేయకుండా విధినిర్వహణలో సేవలందిస్తున్న అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ పోలీస్ సిబ్బందికి సీఆర్పీఎఫ్ భద్రతా సిబ్బందికి భద్రాచలం దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ నేతృత్వంలో మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూజల లక్ష్మీ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందిస్తున్న వారిని తమ వంతు సహాయంగా మజ్జిక ప్యాకెట్లను అందించామని అన్నారు. వీరితోపాటు రోడ్ల పక్కన చిరు వ్యాపారం చేసుకుంటున్న నిరుపేదలకు కూడా వ్యాసవి తాపం నేపథ్యంలో మద్యక ప్యాకెట్లను పట్టణ వ్యాప్తంగా అందించామని ఆమె స్పష్టం చేశారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరం ఏదో ఒక సేవ కార్యక్రమంలో ఉండాలని జాతీయ అధ్యక్షుడు డివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణిల ఆదేశానుసారం సేవలను మరింతగా విస్తృతపరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## పార్లమెంటు అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేస్తున్న గర్శకుర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు



చొప్పదండి /కరీంనగర్, మే06 (అక్షరం న్యూస్ )

ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోజు చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామంలో మన కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు,యువకులు,ప్రతి ఒక్కరు గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు.కాంగ్రెస్ నాయకులు కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు గెలుపే లక్ష్యంగా ప్రచారం కొనసాగించారు.

## గొల్లపెల్లి నరేష్ ని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

- **సామాజిక సేవ ప్రతి పౌరుడి బాధ్యత**
- **సీఎం రేవంత్ రెడ్డి**



చొప్పదండి /కరీంనగర్,మే 06 (అక్షరం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి ని బ్లడ్ డొనేషన్ మోటివేటర్, సామజిక కార్యకర్త,చొప్పదండి లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గొల్ల పెల్లి నరేష్ హైదరాబాద్ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సామాజిక కార్యకర్త గా గొల్ల పెల్లి నరేష్ చేస్తున్న రక్త దాన సేవలను, వివిధసామాజిక సేవా కార్యక్రమాలను గురించి తెలుసు కొని అభినందించారు .అలాగే ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం మరియు సమాజ సేవా కార్యక్రమాలలో స్వచ్ఛందంగా ముందుకు రావాలని నరేష్ తెలియ చేసారు.

## బిజెపిలో చేరిన మాజీ సర్పంచులు




కోహెడ/నిద్దిపేట,వేం 06(అక్షరం న్యూస్)

కోహెడ మండలం రాంచంద్రపూర్ తాజా మాజీ సర్పంచ్ నోముల పద్మకొండాల్ రెడ్డి,వికాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బీనవేని వాణిలక్ష్మణ్, తాజా మాజీ వార్డు మెంబర్ బీనవేని రామస్వామి, బత్తులవానిపల్లి గ్రామంకు చెందిన యువకులు బీమా సాంబారాజు, పడాల అజయ్, కాశెట్టి సాయికృష్ణ, చింతల వికాస్, మారెల్లి రాకేష్ గార్లు బండి సంజయన్ సమక్షంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం నేతృత్వంలో బిజెపి పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పిల్లి నర్సయ్య, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, చేపూరి తిరుపతి, ఖమ్మం సతీష్, కక్కర్ల దామోదర్, బోలుమల్ల ఆంజనేయులు, ఖమ్మం శ్రీనివాస్, మారెల్లి కరుణాకర్,సంఘా మహేష్, తదితరులున్నారు.

# భగవంతుడి సాక్షిగా ప్రమాణం చేస్తున్నా....

- **ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేసే ప్రసక్తే లేదు**
- **కాంగ్రెస్ కు ఓటేస్తే మిగిలేది గాడిదగుడ్డే**
- **కాంగ్రెస్ హస్తం భస్మాసుర హస్తమని తెలిసేసరికి గుర్తును గాడిద గుడ్డుగా మార్చారా?**
- **గాడిదగుడ్డు మీదున్న శ్రద్ధ 6 గ్యారంటీల అమలుపై ఎందుకు లేదు రేవంతన్నా?**
- **ప్రజలను రాచిరంపాన పెట్టిన కేసీఆర్ ను గద్దె దించిన చరిత్ర మాది**
- **లాఠీదెబ్బలు, కేసులు, అరెస్టులు, జైళ్లకు భయపడకుండా రాజీలేని పోరు చేసినాను**
- **ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా కాంగ్రెస్ మెడలు వంచేదాకా కొట్లాడతా**
- **మోదీ, అమిత్ షాపై అసభ్యంగా వాగుతున్న కాంగ్రెస్ నేతలారా...ఖబడ్దార్**
- **కాషాయ కార్యకర్తలు ఉరికించి కొడతారు... జాగ్రత్త**
- **కేసీఆర్ ఓ తుపాకీ రాముడు... జనాన్ని మోసం చేసేందుకు మళ్లీ మాయ మాటలు చెబుతున్నడు**
- **కేసీఆర్ మర్చిపోనంతగా ప్రజలకు ద్రోహం చేశారు.**
- **దేవుడి అక్షింతలు, తీర్థ ప్రసాదాలను హేళన చేసిన కేసీఆర్ పార్టీని బొంద పెడతాం**
- **చొప్పదండి నియోజకవర్గం గంగాధర స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో బండి సంజయ్ హాట్ కామెంట్స్**



చొప్పదండి /కరీంనగర్,మే06 (అక్షరం న్యూస్ )

రిజర్వేషన్ల రద్దుపై విష ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలకు సవాల్ చేస్తున్నా.... "మేం ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లను రద్దు చేయబోమని భగవంతుడి సాక్షిగా ప్రమాణం చేస్తున్నా. ఇక్కడున్న ప్రజలంతా దేవుడిమీద ప్రమాణం చేసి రిజర్వేషన్లు రద్దు కావని చెబుతున్నారు. మరి ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని భగవంతుడి మీద ప్రమాణం చేసే దమ్ముందా కాంగ్రెస్ నేతలకు" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధరలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కు ఆయన హాజరయ్యారు. వేలాది మందితో గంగాధర చౌరస్తా కిక్కిరిసిపోయింది. చౌరస్తా వద్దనున్న భవనాలు ఎక్కి బండి సంజయ్ ప్రసంగం వినడం గమనార్హం. ఈ మీటింగ్ కు మాజీమంత్రులు ఇనుగాల పెద్దిరెడ్డి, సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తదితరులు హాజరైనారు. ఈ సమావేశానికి హాజరైన వేలాది మందితో కలిసి బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయబోమని చేతులు చాచి దేవుడి సాక్షిగా ప్రమాణం చేశారు..వంద రోజుల్లో 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తుంటే ప్రజలకు గాడిద గుడ్డు చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల తరువాత మిగిలేది గాడిద గుడ్డేనని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పదేపదే గాడిద గుడ్డును చూపిస్తుంటే కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం కాదేమోనని, గాడిద గుడ్డే ఆ పార్టీ గుర్తుగా మార్చుకున్నారేమోననే అనుమానం ప్రజల్లో నెలకొందన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ హస్తం ప్రజల పాలిట భస్మాసుర హస్తంగా మారిందన్నారు.

దేశ ప్రధానిని నిర్ణయించే పార్లమెంట్ ఎన్నికలివి, బీజేపీ ప్రధాని అభ్యర్థి మోదీ బరిలో ఉన్నారు, కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు? పోనీ కాంగ్రెస్ కూటమి ప్రధాని అభ్యర్థి ఎవరు? కెప్టెన్ లేకుండా క్రికెట్ మ్యాచ్ ఆడితే ఎట్లుంటది? కాంగ్రెస్ పరిస్థితి కూడా అట్లనే ఉంది అని సంజయ్ అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని నేను అడుగుతుంటే 'గాడిద గుడ్డు' చూపిస్తున్నడు. రేవంతన్నా... గాడిదగుడ్డు, గుండు సున్నాల మీద ఉన్న శ్రద్ధ 6 గ్యారంటీలపై ఎందుకు లేదు? ఇయాళ కాంగ్రెస్ నేతలు ఎన్నికల్లో తిరుగుతుంటే.. ప్రజలు 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని నిలదీస్తుంటే... చర్చను దారి మళ్లించేందుకు గాడిద గుడ్డును తెరమీదకు తెస్తున్నారని అన్నారు.మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం, రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు చొప్పున ఇస్తామన్నారు... ఇచ్చారా? గాడిద గుడ్డు ఇచ్చారు. రైతుకూలీలకు రూ.12 వేలు ఇచ్చారా? వడ్లకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. ఇల్లు లేనోళ్లకు జాగాతోపాటు రూ.5 లక్షలు ఇస్తామన్నారు. వృద్ధులకు, వితంతవులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తామన్నారు. ఇచ్చారా? అడిగితే....గాడిద గుడ్డు చూపిస్తున్నారని బండి సంజయ్ అన్నారు .రేవంతన్న తీరు చూస్తుంటే... కాంగ్రెస్ గుర్తు గాడిద గుడ్డుగా మారిందా? కాంగ్రెస్ హస్తం గుర్తు ప్రజల నెత్తిన భస్మాసుర హస్తంగా మారిందని గాడిద గుడ్డుగా మార్చారా? , కేసీఆర్ సర్కార్ ను గద్దె దించేందుకు అలుపెరగని పోరాటాలు చేసిన చరిత్ర బీజేపీది. 5 ఏళ్లపాటు కొట్లాడింది మేము. 6 గ్యారంటీలకు మోసపోయి కాంగ్రెస్ కు అధికారం ఇస్తే ఏమైంది? వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఓటేందుకు వేయాలో ఆలోచించండి. మీరు ఎంపీగా గెలిపిస్తే ప్రజలను రాచిరంపాన పెడుతున్న కేసీఆర్ ను గద్దె దించిన. మళ్లీ ఎంపీగా నన్ను గెలిపిస్తే... కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలు చేసేదాకా పోరాడి మెడలు వంచుతా. కాంగ్రెస్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు.

నరేంద్రమోదీని, అమిత్ షాను అసభ్యంగా మొరుగుతున్న కాంగ్రెస్ నేతల్లారా?.. శ్రీరాముడిని హేళన చేస్తున్న కాంగ్రెస్ నేతల్లారా... ఇంగిత జానం లేకుండా అడ్డగోలుగా మాట్లాడతారా? తెలంగాణ ప్రజలారా.. ఆలోచించండి. సీఎం ఎట్లా మాట్లాడుతున్నరో... ఆయన మనుషులు కూడా అట్లనే మాట్లాడుతున్నరు.. ఇట్లనే చేస్తే బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస నేతలను ఉరికించి ఉరికించి కొడతారు.. జాగ్రత్త. అసలు రాముడంటే మీకెందుకంత భయం? దేవుడంటే భయపడేది సైతాన్లు, రాక్షసులే. మేం బరాబర్ రాముడి వారసులమేనని అన్నారు.

10 ఏళ్లపాటు ప్రజలను గోస పెట్టిన కేసీఆర్ మళ్లీ ఓట్లు దండుకునేందుకు తుపాకీ రాముడు లెక్క వస్తున్నడు. మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవాలనుకుంటున్నడు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇస్తానని మోసం చేసిన కేసీఆర్ ను ఇంకా జనం మర్చిపోలేదు, దళితుడిని సీఎం చేస్తానని మాట తప్పింది ఇంకా మర్చిపోలేదు. దేవుడి అక్షింతలు, తీర్థ ప్రసాదాలను హేళన చేసి దేవుడిని కించపర్చడమే కాకుండా మన దైవాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన సంగతిని జనం ఇంకా మర్చిపోలేదు? గతంలో హిందుగాళ్లు బొందుగాళ్లని హేళన చేస్తే కేసీఆర్ పార్టీని బొంద పెట్టిన చరిత్ర కరీంనగర్ ప్రజలది... ఈసారి పాతాళంలోకి తొక్కడం ఖాయం అన్నారు.రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు సవాల్ చేస్తున్నా... ఇక్కడున్న ప్రజలంతా చేతులు లేపండి.. మేం ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లను రద్దు చేయబోమని భగవంతుడి సాక్షిగా ప్రమాణం చేస్తున్నా. కాంగ్రెస్ నేతలారా... ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని భగవంతుడి మీద ప్రమాణం చేసే దమ్ముందా? మీకు.. కాంగ్రెస్ నేతలు నా సవాల్ ను స్వీకరించాలి.

నరేంద్రమోదీ ప్రధాని కాకపోతే దేశం పరిస్థితి ఎట్లుంటదో ఊహించుకోలేని పరిస్థితి ఉంది. మోదీ ఆధ్వర్యంలోనే దేశం సుభిక్షంగా, అభివృద్ధి పథంలో నడుస్తుంది. కాబట్టి మోదీని మళ్లీ ప్రధానిని చేద్దాం.. నన్ను ఎంపీగా గెలిపించి మోదీని ప్రధానిని చేసేందుకు ఓటేసే అవకాశం కల్పించాలని కోరుతున్నానన్నారు

శక్తివంతమైన రాజ్యాంగాన్ని ముట్టుకునే శక్తి ఎవరికీ లేదు: మాజీమంత్రి పెద్దిరెడ్డిఅగ్రవర్ణాలకు కూడా రిజర్వేషన్లు ఇచ్చినోడు మోదీ. చట్టసభల్లో కూడా 33 శాతం రిజర్వేషన్లను అమలు చేసే బిల్లును ఆమోదించినోడు మోదీ%ా% ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తూ.చ తప్పకుండా అమలు చేయడమే కాకుండా ఉన్నత పదవుల్లో ఆయా వర్గాలకే ప్రాధాన్యతనిస్తున్న మోదీ రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేస్తుండటం సిగ్గు చేటు. బీజేపీని ఓడించడం సాధ్యం కాదని తెలిసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించడానికి కాంగ్రెస్ ఈ డ్రామాలాడుతోంది. పేదింట బిడ్డ, పోరాట యోధుడు బండి సంజయన్నను అత్యధిక మెజారిటీ ఇవ్వడంలో చొప్పదండి అగ్రభాగాన ఉంటుందనే నమ్మకం నాకుందని పెద్దిరెడ్డి అన్నారు.సంజయన్న గెలిస్తే బీజేపీకి మంచిరోజులొస్తాయి : బొడిగె శోభసంజయన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి. ఇంత ఊపు అసెంబ్లీ ఎన్నికల్లో లేకపోవడం బాధేస్తోంది. సంజయన్న గెలిచినంక మళ్లీ బీజేపీకి మంచిరోజులొస్తాయి. కాషాయం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉంది. సంజయన్నకు తెలంగాణలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నానని శోభ అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తనిఖీలు నిర్వహించాలి : జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మే 6/ అక్షరం న్యూస్ : సోమవారం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా భద్రాచలం ఆర్డీఓ ఆఫీసులోని ఎన్నికల అకౌంటింగ్ టీమ్ ఆఫీసును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎక్స్పెండిచర్ రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు నగదు ఎంత సీజ్ చేశారు, ఎంత రిలీజ్ చేశారు అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. . రాజకీయ పార్టీల అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు,సమావేశాలు రోడ్ షోలను వీడియో సర్వోలెన్స్ టీం సభ్యులురికార్డు చేసి ఎన్నికల సంఘం సూచించిన మేరకు ఖర్చులను రికార్డు చేయాలన్నారు. ప్రచార ఖర్చులు ఇతర ఖర్చులకు సంబంధించి ప్రత్యేక రిజిష్టర్ లో నమోదు చేయాలన్నారు.

అనుమతి తీసుకున్నవాహనాలకంటే ఎక్కువ వాహనాలు ఉన్నట్లయితే వాటి అనుమతిని రద్దు చేయాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో జారీ అయ్యే ఎన్నికల ప్రకటనలను రేట్ల ఆధారంగా అభ్యర్థి ఖర్చులో జమ చేయాలన్నారు. అన్ని చెక్ పోస్ట్ లు వద్ద నిశితంగా పరిశీలన చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో అకౌంటింగ్ బృందాలు ఫ్లయింగ్ స్క్వాడ్, వి ఎస్ టి, ఎస్ ఎస్ టి, బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు సెలవు దినాల్లో కూడా నిఘా పెంచాలన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తనిఖీలు చేపట్టాలన్నారు.ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.చెక్ పోస్ట్ ల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు ప్రతీ వాహనాన్ని వీడియోగ్రఫీతో తనిఖీ నిర్వహించాలని, వాహనాల తనిఖీ, జప్తు చేసినటువంటి నగదు,ఇతర సమాచారానికి సంబంధించిన రికార్డు సమాచారాన్ని, నిర్దిష్ట ఫార్మాట్ లలో సంబంధిత అధికారుల ద్వారా రోజువారీగా పంపించాలని చెప్పారు.జప్తు చేసిన వాటికి రశీదు ఇవ్వాలని అన్నారు.రాత్రి సమయాలల్లో పలు జాగ్రత్తలతో తనిఖీలు నిర్వహించాల్సిందిగా బృంద సభ్యులకు సూచించారు.

అనంతరం భద్రాచలం ఆర్డీవో ఆఫీస్ లో పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఓటింగ్ సరళి గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా సాఫీగా జరిగేలాగా చూడాలని,ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ, ఎన్నికల సంఘ నియమ, నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వాకున్నను వినియోగ పరచుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోడౌన్ లో జరుగుతున్న మాక్ పోల్ కార్యక్రమాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాక్ పోల్ ప్రక్రియ లో ఈవీఎంల పనితీరు పరిశీలన ఉంటుందని, ఇందులో పోల్ చేసిన ఓట్లు సరిగా నమోదు అవుతున్నాయా లేదా అని తదితర వివరాలు పరిశీలించడం జరుగుతుందని అన్నారు. సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ పకడ్బందీగా ఉండాలని, ఈవీఎం మాక్ పోల్ ప్రక్రియ జరిగే గోడౌన్లోకి ఎలాంటి సెల్ ఫోన్ లు , కెమెరాలు అనుమతి లేదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదరరావు, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ వేల్పుల శ్రీనివాస్, అకౌంటింగ్ టీం సభ్యులు రాజు, వివిటి టీం సభ్యులు, ఫ్లయింగ్ స్పెడ్స్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ

- **విజ్జన్న యువసేన ఉదారత**
- **మానవత్వం చాటుకున్న అల్లం వినోద్ రెడ్డి**

పెద్దపల్లి టౌన్ మీ 6 అక్షరం న్యూస్



ఎవరికి ఏ ఆపద వచ్చినా తాను ఉన్నానంటూ తోచిన సాయం అందిస్తూ అండగా నిలుస్తున్న విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. పెద్దపల్లి పట్టణంలో ని ముత్యాల పోచమ్మ వాడలో ఏంసాని నితీష్ ఇటీవల మరణించగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని విజ్జన్న యువసేన ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూతగడ్డ సంపత్, దామోదర్,బొడ్డుపల్లి శ్రీనివాస్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కంఠమేశ్వరుని ఉత్సవాలకు హాజరైన మోకుదెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్: రమేష్ గౌడ్



వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లోని దాసరి పల్లి గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ కంఠమేశ్వేరుని పండుగ ఉత్సవాలకు గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా ఈ నెల 4న ఆలయంలో దోర్న పాక అలంకరణ జరిగింది. ఆదివారం రోజు గ్రామం లోని గౌడ కులానికి చెందిన పురుషులు నూతన తెల్లని వస్త్రాలు ధరించి కొత్త బిందె లో పరిశుభ్రమైన నీరు పోసి బిందె కు పూలమాల వేసి, మూడు అడ్డ నామాలతో అలంకరణ చేసి తల పై ఎత్తు కొని గౌడ పూజారులు సమ్మయ్య,లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో ఊరేగింపు గా ఆలయానికి వచ్చి విగ్రహలకు జలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ ఊరేగింపులో. హారతి పళ్లెం లతో మహిళలు, బంధువులు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. సోమవారం రోజు కంఠమేశ్వరుని బోనాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు వళ్ళాల శేఖర్ గౌడ్, సారకోలా పెద్ద మనిషి వళ్ళాల నరేష్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల అనిల్ గౌడ్, , మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, వళ్లాల శ్రీహరి గౌడ్, వళ్ళల అంకుస్ గౌడ్, ఎక్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వళ్ళాల కర్ణాకర్ గౌడ్,సట్ల రాజేందర్ గౌడ్,వళ్ళాల లింగమూర్తి గౌడ్, వెంకట్ గౌడ్,సూద్దాల శేఖర్ గౌడ్, వళ్ళల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్రావు



వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ మే 6 అక్షరం న్యూస్/ మండలంలోని

అశోక్ నగర్,అయోధ్య నగర్ లొ వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు.అయోధ్య నగర్, అశోక్ నగర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్, వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ బాధ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలి

- **ఏసీపీ జి. కృష్ణ**
- **ఓటు వేసిన పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులు**





పెద్దపల్లి ప్రతినిధి మే 6 అక్షరం న్యూస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు ను పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, ఎస్ఐ లు లక్ష్మణ్, మల్లేష్, ఓంకార్ యాదవ్, శ్రీధర్, సత్యనారాయణ లు వినియోగించుకున్నారు. ఈ సందర్భం గా ఏసీపీ కృష్ణ మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

## బిఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

- **బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**



జనగామ జిల్లా /రఘునాధపల్లి /(అక్షరం న్యూస్) మే 6 :

బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి, స్టేషన్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యలు అన్నారు, సోమవారం బిఆర్ఎస్ జిల్లాపార్టీ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి రేపు బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారం లోకి వస్తే బీజేపీలోకి వెళ్తారన్నారు, దళితులకు, టిఆర్ఎస్ నాయకులకు అన్యాయం జరిగితే ఊరుకునేది. లేదన్నారు. ప్రత్యేకంగా మాదిగ బిడ్డలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోను అని హెచ్చరించారు, మంత్రిగా ఉండి, ఎంపీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా ఉండి ఏమి చేయలేదన్నారు, నియోజకవర్గంలో డిగ్రీ కాలేజీ తేలేని అసమర్ధుడు, వందపడకల ఆసుపత్రికి అడ్డుపద్ద అభివృద్ధి నిరోధి, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అడ్డుకున్నమూరు?దుని వారు అన్నారు, వరంగల్ లోకసభ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారు కార్యకర్తలను కోరారు, ప్రజలు బిఆర్ ఎస్ వైపు ఉన్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ సుధీర్ కుమార్ ను అఖండ మెజార్టీతో గెలిపించుకొని కెసిఆర్ కు బహుమతిగా అందజేస్తామని వారు తెలిపారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వా రాల రమేష్, మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, జనగామ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, నాయకులు మడ్లపల్లి సునీత, శివరాత్రి రాజు, గూడ కిరణ్, నాగరాజు, జోగు శ్రీకాంత్, మధు, కొడిదేటి శంకర్, యాకయ్య, తో పాటు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు

## రాజ్యాంగానికి మోదీనే రక్షణ కవచం

- **ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి**



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 06(అక్షరం న్యూస్):

జరగ బోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేస్తారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి అన్నారు. సోమవారం మండలంలోని ముల్కనూరులో బిజెపి పార్టీ ఏర్పాటు చేసిన పోలింగ్ ఏజెంట్ల సమావేశంలో బండి సంజయ్ ని శాలువాతో సత్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు రక్షణ కవచం మోడీయేనని, ఆయన నాయకత్వాన్ని మరోసారి బలపరచాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క సీటు కేటాయించకుండా అవమానించారని అన్నారు. జనాభా దామాషా ప్రకారం మాదిగలకు ఎంపీ సీట్లు కేటాయించిన బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## 9న సిపిఐఎం నేతృత్వంలో ఎన్నికల శంఖారావసభ....

**హాజరుకానున్న తుమ్మల, తమ్మినేని బలరాం నాయక్, పోతినేని**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మే 6/ అక్షరం న్యూస్ : ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయం కాంక్షిస్తూ సిపిఐఎం నేతృత్వంలో ఈ నెల 9వ తేదీన భద్రాచలం పట్టణంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ లో భద్రాచలం పినపాక నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం నాడు చందర్రావు భవనలో జరిగిన పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో పెరిగిపోతున్న మతోన్మాదాన్ని నివారించేందుకు బిజెపి పార్టీని ఓడించేందుకు ఇండియా బ్లాక్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం సిపిఐఎం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. మహబూబాద్ పార్లమెంట్ పరిధిలోని పినపాక భద్రాచలం నియోజకవర్గం పార్టీ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణపై కార్య చరణ రూపొందిస్తున్నామని అన్నారు. ఈనెల 9న జరిగే విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశానికి సిపిఐ ఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినే సుదర్శన్ రావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిసిసి జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య లు హాజరై ఐక్య కార్యచరణ రూపొందిస్తారని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో సిపిఐఎం కాంగ్రెస్ కలిసి ముందుకు వెళుతూ మౌబాద్ పార్లమెంటు స్థానంలో అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు భీమవరపు వెంకటరెడ్డి ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ సునామికి బిఆర్ఎస్ కొట్టుకుపోయింది

- **కావ్యను అత్యధిక మేజార్టీతో గెలిపించాలి.**
- **స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



జనగామ జిల్లా/రఘునాధపల్లి,/( అక్షరం న్యూస్ ) మే 6. వరంగల్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మేజార్టీతో గెలిపించాలని స్టేషన్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కంచనపల్లి, ఖిలాషాపర్ గ్రామాలలో సోమవారం సాయంత్రం నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఆయన మట్లాడారు. బీజేపీ మత, విద్వేషాలను రెచ్చగొట్టడం తప్ప అభివృద్ధి. ప్రజా సంక్షేమంపై పట్టించుకోక పోవడం ఎంత వరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అగ్ర నేతలకు ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ కుంభకోణంలో ప్రత్యక్ష ప్రమేయముందని తేలడంతో ప్రజలు ఆ పార్టీకి చెందిన లోకసభ అభ్యర్థులకు ఓటు వేసే పరిస్థితిలో లేరని స్పష్టంగా తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ సునామీలో బిఆర్ఎస్ కొట్టుకపోయిందని ఆయన అన్నారు ఈ ఎన్నికలు రాజ్యాంగానికి, రాక్షసత్వా నికి, మతతాత్వనికి, ఐక్యమత్వానికి జరుగుతున్న సమరమని గుర్తించి భారతీయులంతా ఒక్కటేనన్న నినాదంతో ముంద కెళ్తున్న కాంగ్రెస్ కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. వరంగల్ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే వరంగల్ లోకసభ అభ్యర్థి కావ్య గెలవాలని ఆయన తెలిపారు, కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మురి ప్రతాప్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర, మాజీ జెడ్పిటిసిలు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మారుజోడు రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్,ఎంపీపీ మేకల వరలక్ష్మినరేందర్,సీనియర్ నాయకులు గాదె రమేష్, డి, అంజిరెడ్డి, కొలిపాక మల్లేష్, మాసానిపల్లి లింగాజి, కేమిడి రమ్య రాజు, అల్లిబిల్లి కృష్ణ, రాజ్ కుమార్, కొమురెల్లి, కావటి భాస్కర్, కో ఆప్షన్ మెంబర్ షబ్బీర్ మియా , పోకల శివకుమార్, మహ్మద్ బాసూ మియా, ఈశ్వరయ్య, గంగిడి నరసింహారెడ్డి, చీమలపాటి రవీందర్, పేర్ని రవి ఉష, పో రెడ్డి లక్ష్మీ ప్రభాకర్, కడారి రవి పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కి మద్దతుగా వెదిరలో ప్రచారం

- **ప్రచారం నిర్వహించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వెన్న రాజమల్లయ్య**
- **పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు**



చొప్పదండి/కరీంనగర్, మే06( అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు మండలం లోని వెదిర గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వెన్న రాజమల్లయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడప తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి వెలిచాల రాజేందర్ రావు ని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు.

## ఈవీఎంలు స్ట్రాంగ్ రూములో భద్రం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ మే 6/ అక్షరం న్యూస్ : మహబూబాబాద్( ఎస్ టి) పి సి పరిధిలోని 119-భద్రాచలం (ఎస్టి) అసెంబ్లీ సెగ్మెంట్లలో 176 పోలింగ్ స్టేషన్లకు గాను ఈవీఎం లను కమిషనింగ్ చేసి స్ట్రాంగ్ రూములో భద్రపరచడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. సోమవారం నాడు భద్రాచలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన ఈవీఎం లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ప్రజా ప్రతినిధులు మరియు భద్రతా సిబ్బంది సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తాళాలు తీసి ఈవీఎం మిషన్లు, బి యులు, సియూలు, వివి ప్యాట్లు అన్ని సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించి, ప్రత్యేక సెక్టార్లు ఏర్పాటు చేసి, సెక్టర్ అధికారులు మరియు వారి సిబ్బంది సహకారంతో సెక్టర్, పిఎస్ వైజ్ గా ఈవీఎం కమిషనింగ్ చేసి డిస్ట్రిబ్యూషన్ కి ముందు స్ట్రాంగ్ రూములో భద్రపరచడం జరిగిందని అన్నారు. ఇంజనీర్ల సమక్షంలో జాగ్రత్తగా పరిశీలించి 23 మంది అభ్యర్థుల ఓట్లు వేసే బ్యాలెట్ పేపర్ మరియు నోటా తో కలుపుకొని 24 అంకెలు ఉన్న బ్యాలెట్ పేపర్ అంటించి, మిషన్లు అన్నియు సక్రమంగా పనిచేస్తున్నది, లేనిది పరిశీలించి ,జాగ్రత్తగా సీలు వేసి స్ట్రాంగ్ రూమ్ కి చేరవేయడం జరిగిందని అన్నారు. స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఈవీఎం మిషన్లను, మార్క్ పోల్ ను ఆమె పరిశీలించారు.సెక్టరల్ ఆఫీసర్లు, పి ఓ లు ,ఏపీవోలు, సపోర్టింగ్ సిబ్బంది, పోలింగ్ తేదీకి ముందు రోజు ఈవీఎం మిషన్లను పోలింగ్ మెటీరియల్ తీసుకొని వెళ్లే రోజు మాత్రమే ప్రజాప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరవాలని, అంతవరకు సిఆర్పిఎఫ్ జవాన్లు, పోలీసుల రక్షణలో 24 గంటలు కాపలా కాయడంతో పాటు స్ట్రాంగ్ రూమ్ పరిసరాలు మరియు స్ట్రాంగ్ రూమ్ దగ్గర సీసీ కెమెరాల నిఘా నీడలో బయటి వారు ఎవరు లోపలికి రాకుండా భద్రతా సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో నమోదు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొంటున్న సెక్టరల్ ఆఫీసర్లు ,పి వోలు ఏపీవోలు, సపోర్టింగ్ సిబ్బంది ఏ ఆర్ ఓ సూచనలను పాటిస్తూ తమకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించాలని, ఎటువంటి పొరపాటులకు నిర్లక్ష్యానికి తావు లేకుండా పోలింగ్ సిబ్బంది తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి ఎన్నికలు సజావుగా జరగడానికి కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ ఆర్ ఓ దామోదర్ రావు, తాసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై విజయలక్ష్మి ,సెక్టరల్ అధికారులు, సీసీ రామ్ నాయక్ ,సపోర్టింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టాకుతిన్నం మల్లెత్తమ కాంగ్రెస్ కు ఓటు

- ఈసారి కారుకే మా ఓటు
- రుక్మాపూర్ లో ఒక ఓటర్ సమాధానం
- ప్రచారం లో పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్



చొప్పదండి /కరీంనగర్,మే 06 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కి మద్దతుగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి పోచమ్మ అనే ముసలమ్మ ఒక్కసారి టాకు తిన్నం మళ్ళీ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తమ, ఈసారి మా ఓటు కారుకే బిడ్డా అని ఆ ముసలవ్వ సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్నకొండ పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రావు, రుక్మపూర్ మాజీ సర్పంచ్ కర్ర శ్రీనివాస్,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బొమ్మ శ్రీరామ్, గాజుల రమేష్



కోహెడ/సిద్దిపేట,మే 06(అక్షరం న్యూస్) హుస్నాబాద్ నియోజకవర్గ బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తన అనుచరులతో పాటు నియోజకవర్గం లోని పలు పార్టీల ముఖ్య నాయకులు, తాజా మాజీ సర్పంచులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వారిలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కూరెళ్ళ గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాజుల రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు, కోహెడ మండల కార్యదర్శి గాజుల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు కోనవేని రాజు తదితరులు ఉన్నారు.


# దేశ సమగ్రాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

- ముచ్చటగా మూడోసారి మోదీ పీఎం కావడం ఖాయం
- వరంగల్ లోకసభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్



జనగామ జిల్లా/రఘునాథపల్లి, /(అక్షరం న్యూస్ ) మే 6: భారత దేశ సమగ్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని, ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని వరంగల్ లోకసభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగం గా జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంతో పాటు ఖిలాషాపూర్ లో సోమవారం సాయంత్రం నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. మోసపూరిత హామీలతో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ అమలులో మాత్రం ఆమడ దూరంలోనే నిలిచిపోయిందని, లోకసభ ఎన్నికలలో హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్కు తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు గిరిజన యూనివర్సిటీ, జాతీయ రహదారులను అబివృద్ధి చేసిన ఘనత నరేంద్ర మోదీకే దక్కుతుందని అన్నారు. దేశ భద్రతతో పాటు బంగారు భవిష్యత్తు నరేంద్ర మోదీతోనే సాధ్యమవుతుంని ఇప్పటికే దేశ ప్రజలు గుర్తించి ఆయనకు మూడోసారి పట్టం కట్టడానికి సిద్ధమయ్యారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల చెందిన నాయకులు బిజెపిలో చేరారు కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొజ్జపల్లి సుభాష్, మాదాసు వెంకటేష్, పుప్పాల వేణుకుమార్, వల్లాల ఉపేందర్, మంద వెంకటేశ్వర్లు, కావటి ముత్యాలు, మర్కాల వెంకట్ రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం : కాంగ్రెస్ పార్టీ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 06/ అక్షరం న్యూస్ : ప్రజలు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల సురేందర్‌రెడ్డి, మిద్దెల సురేష్ రెడ్డిలు అన్నారు. సోమవారం అత్తాపూర్ డివిజన్లో పార్లమెంట్ ఎన్నికల భాగంగా చేవెళ్ల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా అత్తాపూర్ భాగ్యనగర్ కాలనీ, వీకర్ సెక్షన్, అర్జున్ వాడ బస్తి, పాండల బస్తి, పలు బస్తిలలో ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడ ప్రచారం చేసినా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తిరెడ్డి, మధు రెడ్డి, భాస్కర్ గౌడ్, రవి , శ్రీధర్ రెడ్డి, మిద్దెల హర్షిత్ రెడ్డి, పీఎం రజనీకాంత్ రెడ్డి, శివారెడ్డి, నరేష్, వనం వేణు రెడ్డి, ఆనంద్, పి.ఎం.రెడ్డి, కావలి శేఖర్, సంతోష్, మహేందర్ రెడ్డి, అర్జున్ రెడ్డి, శివ శంకర్, స్టార్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోకాపేట్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం : కౌన్సిలర్ జీ.శివారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 06/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ జీ.శివారెడ్డి అన్నారు. సోమవారం కోకాపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున 3 వ వార్డు, 4 వ వార్డ్, 5 వ వార్డ్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ , జీ.విజయ్ బాబు, ఏ. దుర్గేశ్, పార్టీ నాయకులు యాదగిరి, కృష్ణ పాల్గొన్నారు.

# బిబి పాటిల్ తోనే జహిరాబాద్ సెగ్మెంట్ అభివృద్ధి : కోడలు వచన పాటిల్



మద్నూర్ / మే 06 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జహిరాబాద్ సెగ్మెంట్ అభివృద్ధి ప్రదాత బిబి పాటిల్ తోనే సాధ్యం అని కోడలు వచన పాటిల్ తెలిపారు. మద్నూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి బిబి ప్రచారా భాగంగా జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణ తార, ఎంపీ అభ్యర్థి కోడలు వచన పాటిల్ ప్రచారం నిర్వహించడం జరిగింది. వచన పాటిల్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ అభ్యర్థి బిబి పాటిల్ కు మీ అమూల్యమైన కమలం ఓటు వేసి విజయంలో భాగస్వామ్యం కావాలని కోరారు. 10 సంవత్సరాల కాలంలో బిబి పాటిల్ రాష్ట్ర సరిహద్దు మండలాలు మద్నూర్, జుక్కల్ లో ప్రధాన బిటి రోడ్లు వేసి ప్రజలకు రవాణా మార్గం సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఒక్క సారి అలోచించి మీ ప్రాంతానికి చెందిన సామజిక సేవకుడు బిబి పాటిల్ మూడవ విజయంకు అన్ని వర్గాల ఆశీర్వాదం తో పార్లమెంట్ కు సాగ పంపి మన ప్రాంతం అభివృద్ధి కొరకు తొడ్పాటు అందించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే అరుణ తార మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ పార్టీ ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జహిరాబాద్ ఎంపీ గా బిబి పాటిల్ కు విజయకేతనం అందించి ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతు పలుకుదాం అని తెలిపారు. మే 13 తేదీన ఓటు హక్కు కలిగిన వారు కమలం గుర్తుకు ఓటు వేసి మీ అమూల్యమైన ఓటు హక్కును అందరు తప్పకుండ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే అరుణ తార, బీజేపీ పార్టీ మహిళా యువ నాయకురాలు వచన పాటిల్, తుకారం, కృష్ణ పటేల్ రౌత్వార్, అరుణ్ పటేల్, హన్మాండ్లు, సంతోష్, వెంకట్ కాలే తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మనుగడపై ఆలోచించండి..

- కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 06(అక్షరం న్యూస్):

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయాలను కాకుండా బిఆర్ఎస్ పార్టీ మనుగడ పై సమీక్ష చేసుకోవాలని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మండలంలో జరిగిన బిఆర్ఎస్ రోడ్ షో లో కాంగ్రెస్ నాయకునికి ఇచ్చిన హామీ నెరవేర్చలేని వారు ఆరు గ్యారంటీలు ఎలా నెరవేరుస్తారని మాట్లాడిన హరీష్ రావు, మీ బిఆర్ఎస్ పార్టీపై దృష్టిపెడితే మంచిదన్నారు. వరంగల్ లో ఓడిపోయే పార్టీలో తాము ఉండమని అభ్యర్థులు వెళ్లిపోయారని, కరీంనగర్ లో వినోద్ కుమార్ కనీసం డిపాజిట్ వచ్చే పరిస్థితి లేదన్నారు. గ్యారెంటీలు ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, 5 వందలకు గ్యాస్ పథకాలు అమలవుతున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితుల మూడెకరాల భూమి, రుణమాఫీ వంటివి అమలు చేసారా? అని ప్రశ్నించారు. గతంలో పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లే ఇప్పటికి ఉన్నాయని, ఎన్నికల తరువాత తెలంగాణలో బిఆర్ఎన్ మనుగడ ప్రశ్నర్థాకమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల మురళి, నేతుల మోహన్, పూర్ణచందర్, అంబాల రాజు, మణిదీవ్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో వంద కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక..

- నాచేపల్లి, కట్టు కాచారం, రాజేశ్వరపురం గ్రామాల నుంచి హస్తం గూటికి..



ఖమ్మం/ తల్లాడ మే 6 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి: మండలంలో బీఆర్ఎస్ కు వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఆ పార్టీ విధానాలు, నాయకత్వం తీరు నచ్చక పలు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారు. సోమవారం రాజేశ్వరపురం నుంచి దండా పుల్లయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, నాచేపల్లి నుంచి బోయపాటి రాంబాబు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, కట్టు కాచారం నుంచి పలు కుటుంబాల వారు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పాలన నచ్చి.. స్వచ్ఛందంగా అనేకమంది తరలివస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని అభయమించారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా శ్రమించి.. ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

పార్టీ లో చేరిన వారిలో..: మాజీ సొసైటీ చైర్మన్ పచ్చ తిరుపతయ్య, డైరెక్టర్ మందడి వెంకట రామారావు, మాజీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, బాధ్యులు దొండ కొండలు, నాయకులు తీగలపల్లి వెంకటేశ్వర్లు, నరసింహారావు, సైదా బాబు, గోగుల శేఖర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో రామ సహాయం నరేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీపీఐ కార్యాలయానికి వెళ్లిన కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి..

**పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం**




ఖమ్మం/తల్లాడ మే 6 (అక్షరంన్యూస్)

ఖమ్మం: తనను బలపరిచిన వామపక్ష పార్టీల్లో సీపీఐ ఒకటి కాగా.. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి సోమవారం ఆ పార్టీ కార్యాలయానికి వెళ్లి.. అక్కడి నాయకులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ పార్టీ రాష్ట్ర నేత బాగం హేమంతరావు, జిల్లా బాధ్యులు పోటు ప్రసాద్, మహమ్మద్ మౌలానలతో కలిసి శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వామపక్షాల మద్దతు ఎంతో గొప్పదని అన్నారు. బీజేపీ తీరుతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. ప్రజాసేవ చేయడానికి పోటీ చేసిన తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, సీపీఐ నాయకులు మహమ్మద్ సలాం, జానీ పాషా, క్లైమెంట్ తదితరులు పాల్గొన్నారు.

# నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

- వరికి,మక్కకి 500 బోనస్ ఇవ్వాలి
- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సింది రామోజీ



కొడకండ్ల,వేం06(అక్షరం న్యూస్):

గాలి వాన బీభత్సంతో ఆదివారం రోజున అకాల వర్షంతో చెట్లు కూలీ వరి పంటలు దెబ్బతినడంతో పాటు చెట్లు,కొమ్మలు విరిగి మామిడి కాయలు రాలిపోయాయి. పాలకుర్తి నియోజకవర్గ కోడకండ్ల మండల పరిధిలోని కోడకండ్ల వ్యాప్తంగా గాలి వాన బీభత్సంతో నేలకొరిగిన వృక్షాలు అకాల వర్షంతో వరిపలు రకాల పంటలతోపాటు విరిగిన మామిడి కొమ్మలు,రాలిన కాయల తో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆదివారం సాయంత్రం మండల పరిధిలో పలుచోట్ల గాలుల భీభత్సంతో వరి పంట,మామిడి తోటలతో పాటు చెట్లు విరిగిపోయా యని కోడకండ్ల మండలం వ్యాప్తంగా గ్రామాల్లో ధాన్యం తడిచిందని మరియు మామిడి రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని రైతులు పెట్టుకున్న ఆశలను అకాల వర్షం వల్ల వచ్చిన గాలులు ఆవిరి చేశాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని,ధాన్యం కొనుగోలు సెంటర్లో తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,ఎకరానికి 25 వేల సాయం ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు.

## ఎంపీ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో "కొత్త డ్రామాలు" ఆడుతున్న బిఆర్ఎస్ నేతలు

- పోరాడి సాధించుకున్నా జిల్లాలను ఎట్టి పరిస్థితిలో ఎత్తివేసే ప్రసక్తే లేదు
- తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ




రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 6 (అక్షరం న్యూస్): రాష్ట్రంలో జిల్లాలను ఎట్టి పరిస్థితిలో ఎత్తి వేసే ప్రసక్తి లేదని ఎత్తి వేస్తారని బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారనీ సిరిసిల్ల జిల్లా సాధన సమితి ఉద్యమకారులు తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ టోనీ సిరిసిల్ల ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో మండిపడ్డారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓడి పోతామనే భయంతోనే బీఆర్ఎస్ నేతలు కొత్త డ్రామాలు ఆడుతున్నారనీ అన్నారు. ఎమ్మెల్యే కేటీఆర్ సూచనల ప్రకారమే కొందరు గులాబీ నేతలు జిల్లాలను ఎత్తివేస్తారని అసత్య ప్రచారాలకు తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పాటు కోసం పార్టీలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా ప్రజలు రాజకీయ నాయకులు ఉద్యమించి పోరాటం చేశారని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో ఓడిపోతామనీ కేటీఆర్ సూచనల మేరకే బీఆర్ఎస్ నేతలు ప్రెస్ మీట్లు పెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఒక్క ఎంపీ సీటు గెలవమని తేలడంతో కాంగ్రెస్ పై అనేక రకాలుగా లేనిపోని పుకార్లు లేపుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక బీఆర్ఎస్ నేతల ఆటలు సాగడం లేదనీ అందుకే ప్రజలను మభ్యపెట్టేందుకు ఈ అబద్ద ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడినా మాటలను వక్రీకరించి అసత్య ప్రచారాలకు గులాబీ లీడర్లు పాల్పడుతున్నారనీ అన్నారు. జిల్లా ఉద్యమంలో జిల్లా సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి మద్దతు తెలిపిన విషయం గుర్తు చేశారు. పద్మశాలిలా పొట్ట కొట్టి వాళ్ళ శ్రమను దోచుకొని వాళ్లకు రావాల్సిన బకాయిలను కేటీఆర్ పెండింగ్ లో పెట్టించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు, తంగాళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్(టోనీ), సోమిశెట్టి దశరథం, ఎంపీటీసీ బైరినేని రాము, లింగంపల్లి మదుకర్, కంసాల మల్లేశం, గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, కటకం రాజశేఖర్, పోకల సాయి, భరత్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గూడ్స్ రైలు కింద పడి వ్యక్తి మృతి ..

ఓదెల/ పెద్దపల్లి మే 06 (అక్షరం న్యూస్ ) సోమవారం మధ్యాహ్నం ఒక గుర్తు తెలియని వ్యక్తి వయస్సు సుమారు 55-60 సంవత్సరాలు బిసిగిరిషరీఫ్ - పొత్కపల్లి రైల్వేస్టేషన్ ల మధ్య కెఎం. నంబర్ .318/41-39 ఎగువ మేయిన్ లైన్ రైల్వే ట్రాక్ మధ్యన ఎం.ఎల్ ఎస్ డబ్ల్యూ గూడ్స్ కింద పడి ఆత్మహత్య చేసుకుని చనిపోయినాడని రైల్వే పోలీస్ కానిస్టేబుల్ జి తిరుపతి తెలిపాడు మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవు. దుస్తులు: ఆరంజ్ బ్లాక్ వైట్ చెక్స్ ఫుల్ షర్ట్, బ్లూ బ్లాక్ చెక్స్ డిజైన్ లుంగీ ధరించి ఉన్నాడు. నలుపు తెలుపు తల వెంట్రుకలు కలవు. శవాన్ని జమ్మికుంట గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ లో భద్రపర్చనైనది ఏమైనా వివరాలు తెలిసినచో జి.తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి ఫోన్ చేయగలరని రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు

## జాతీయ స్థాయి ప్రేరణ శిక్షణకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన కలెక్టర్







ఓదెల/ పెద్దపల్లి మే 06. (అక్షరం న్యూస్ )

13 నుంచి 17 వరకు గుజరాత్లోని వాదనగర్లో జరిగే ప్రేరణనాకు ఓదెల మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి అభిజ్ఞ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రేరణ కార్యక్రమానికి ఎంపికయ్యారు. ఈ నెల 13 నుంచి 17 వరకు గుజరాత్ రాష్ట్రంలోని వాదనగర్లో జరిగే జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమానికి ఎస్కార్ట్ టీచర్ తో కలిసి పాల్గొంటారు. గత ఏప్రిల్ 10న పెద్దపల్లి జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి ప్రేరణ పోటీల్లో బాలికల విభాగంలో ఓదెల మాడల్ స్కూల్ విద్యార్థిని పరిశే అభిజ్ఞ ఎంపికయ్యా రు. వీరితోపాటు ఓదెల మాడల్ స్కూల్ బాటని టీచర్ సుజాత ఎస్కార్ట్ గా వెళ్లనున్నారు. వీరికి వారం రోజులపాటు వాదానగర్ మ్యూజియంలో బస, భోజనం, విషయాలపై సమగ్ర అవగాహన, దేశ చారిత్రాత్మక వారసత్వ సంపద అ ధ్యయనాలు, వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారు. వీరితోపాటు పలు రాష్ట్రాల నుం డి ఇద్దరి చొప్పున విద్యార్థులు పాల్గొని ఒకరికొకరు వివరిస్తారు. ఇలాంటి కార్యక్రమం జరగడం దేశంలో ఇదే మొదటిసారి. మన జిల్లా నుంచి జాతీయ స్తాయి ప్రేరణ కార్యక్రమానికి విద్యార్థులు ఎంపిక కావడం తోటి అభిజ్ఞను జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ శాలువాతో సన్మానించి మెమెంటో అందించి అభినందించారు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి జావేద్ ను ఎస్కార్ట్ టీచర్ సుజాతను శాలువాతో సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో విద్యాధికారి డిమాధవి తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆఎస్ రాష్ట్రానికి చేసిందేమీ లేదు..





- బోనకల్ రోడ్ షోలో మంత్రి పొంగులేటి
- దేశ సంపద ప్రజలకు చెందాలనేదే రాహుల్ నినాదం: భట్టి

ఖమ్మం/తల్లాడ మే 6 (అక్షరంన్యూస్)

బోనకల్: పదేళ్లుగా దేశాన్ని పాలించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం, మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం పరిధి బోనకల్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్రం గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతూ.. మోదీ అందరినీ ముంచారని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు అధికారంలో ఉండి.. అన్నీ నిర్వీర్యం చేశారని, ఈసారి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగ వ్యవస్థనే దెబ్బతీస్తారని తెలిపారు. రిజర్వేషన్లు ఎత్తివేసి నిరంకుశంగా వ్యవహరిస్తారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని, అందరూ హస్తం గుర్తుపై ఓటెయ్యాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని కోరారు.

### మాది పేదల ప్రభుత్వం: భట్టి

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందేలా పరిపాలన సాగుతోందని, ముమ్మాటికీ తమది పేదల ప్రభుత్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు లబ్ధి కలిగేలా తమ విధానాలు ఉంటున్నాయనీ చెప్పారు. బీజేపీ దేశ సంపదను దోచుకుంటో%శీ%దని తెలిపారు. నల్లధనం రప్పించి ప్రతి ఒక్కరి ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్న ప్రధాని.. ఇంతవరకు ఎందుకు ఆచరణలో చూపలేదని ప్రశ్నించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరిచిందన్నారు. తమ పాలనలో 65 లక్షల మందికి రైతుబంధు వేశామని చెప్పారు. కేసీఆర్ దద్దమ్మలు, సన్నాసులు.. అంటూ పెద్ద పదాలను ఉపయోగిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని చెప్పారు. ఒకప్పుడు జొన్న చెలతో.. బుడం దోసకాయలతో కనిపించిన భూములు ఇప్పుడు సస్యశ్యామలంగా మారుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నేత జెట్టి కుసుమ కుమార్ , సీనియర్ నాయకులు కోట రాంబాబు, జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రంలో రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏ

### వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



ఖమ్మం/వైరా మే 6 (అక్షరంన్యూస్)

కేంద్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు.ఖమ్మం జిల్లా వైరా మండలంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన గరికపాడు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ఐలూరు కృష్ణారెడ్డి మాజీ సర్పంచులు పలువురు మండల నాయకులు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైరా మండలం దాచాపురం గ్రామంలో ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్ నాయకత్వంలో గరికపాడు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ఐలూరి కృష్ణారెడ్డి దాచాపురం గరికపాడు మాజీ సర్పంచ్ లు పలు గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ పువ్వా ళ్ల దుర్గాప్రసాద్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందని తెలిపారు గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తెచ్చారని అన్నారు రాష్ట్రంలో పేద ప్రజలపై 7 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ పేదలకు ఇండ్లు పలు సంక్షేమ పథకాలు పార్లమెంట్ ఎన్నికల అయిన వెంటనే అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పాలన కొనసాగుతుందని అన్నారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ధన్యవాదాలు తెలిపారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసేందుకు ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని గెలిపించాలని కోరారు బిజెపి ప్రభుత్వం అయోధ్య రామమందిరం పేరుతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు 10 సంవత్సరాల కాలంలో ప్రధాని మోడీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టిందని విమర్శించారు దీనివలన దేశం అప్పుల ఊగులోకి కూరుకుపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ నాగేశ్వరరావు బొర్రా రాజశేఖర్ రాంపూడి రోశయ్య కట్ల రంగారావు షీలా వెంకట నర్సిరెడ్డి దాసరి డానియల్ శేఖర్ గౌడ్ పుచ్చకాయల వీరభద్రం పొదిలి హరినాథ్ పల్లపు కొండలు మట్టూర్ కృష్ణారావు శీలం వెంకటరామిరెడ్డి అశోక్ గుగులోతు రాము కట్ల నాగరాజు చింతనిపు మాధవరావు శీలం నాగిరెడ్డి సిపిఎం పార్టీ నాయకులు తిరుమల్ రావు గరికపాడు సొసైటీ చైర్మన్ అయిలూరి కృష్ణారెడ్డి దాచాపురం మాజీ సర్పంచ్ వేల్పుల జయరాజు వైస్ సర్పంచ్ గూడూరు రామసేసారెడ్డి గరికపాడు మాజీ సర్పంచ్ ఎలీష సొసైటీ డైరెక్టర్ గోసురాధాకృష్ణ వేల్పుల భరత్, వేమిరెడ్డి పిచ్చి రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమ సమాజం చల్లగా ఉండాలంటే కాంగ్రెస్ రావాలి..

- ఎన్నికలు వస్తే మోడీకి యుద్ధం గుర్తొస్తది...
- బీఆర్ ఎస్ ను ప్రజలు మరిచిపోయారు..
- వీవీసీ మామిడి తోట వద్ద సమావేశంలో మంత్రి పొంగులేటి
- కాంగ్రెస్ తోనే సంక్షేమం: జెట్టి కుసుమ







ఖమ్మం/తల్లాడ మే 6 (అక్షరంన్యూస్) ఖమ్మం: అన్ని వర్గాల ప్రజలు ధైర్యంగా ఉండాలంటే, సమ సమాజం చల్లగా ఉండాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి నగరంలోని వీవీసీ ఫంక్షన్ హాల్ వద్ద మామిడి తోట ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురా%శీ% రెడ్డితో కలిసి ప్రసంగించారు. ప్రధాని మోదీకి సెంటిమెంట్లు రగిలించడం బాగా తెలుసనీ, ఎన్నికలొస్తే సరిహద్దులో యుద్ధ%శీ% అంశం తెరపైకి తెస్తారని తెలిపారు. ఇలాగే రెండుసార్లు జరిగిందని.. మూడోసారైన ఈసారి ఆ ఆటలు చెల్లవని అన్నారు. కొత్తగా ఈసారి రామాలయం కట్టిచ్చా%శీ% అంటున్నారని, అక్షింతలు కార్యక్రమం పేరుతో మోసం చేయబోతున్నారని తెలిపారు. కాంగ్రెస్లో నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ ప్రధానులుగా ఉన్నప్పుడు పాలన ఎంతో బాగు%శీ%డేదని అన్నారు. ఇప్పటి బీజేపీ పాలనలో అందరికీ కష్టాలే అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అమలు చేయాల్సిన హామీలన్నీ విస్మరించారని విమర్శించారు. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, కేసీఆర్ఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఆర్థిక పరిస్థితి, కాకముందు పరిస్థితి చూస్తే ఎంతలా దోచుకు తిన్నాడో అర్థమవుతుందని అన్నారు. జిల్లాలో బీఆర్ఎస్ పాలకులు ఇబ్బంది పెట్టారు.. మే%శీ% అలా చేయ%శీ%బీఆర్ఎస్ పాలనలో మన జిల్లాలో డాక్టర్లు, రియల్టర్లు, పెద్దలు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అప్పటి పాలకులు భూకబ్జాలే ధ్యేయంగా.. అక్రమ కేసులతో ఎదురు తిరిగిన వారందరినీ హింసించారని తెలిపారు. జిల్లా మంత్రులమైన భట్టి, తుమ్మల, తాను ప్రజల కష్టాలు తీరుస్తామే కానీ.. కావాలని కష్టపెట్టబోమని అన్నారు. నందమూరి, వైఎస్సార్ ఎప్పటికీ స్మరణీయమే..ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అనేక కొత్త పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మంచి చేశారని తెలిపారు. ఆ రోజుల్లోనే అంతగా ఆలోచించాలని చెప్పారు. ఆ తర్వాత వైఎస్సార్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పరితపించాలని తెలిపారు. అందుకే ఇప్పటికీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు అనేకమంది ఉన్నా.. వీరిద్దరి పేర్లే ప్రజలు తలుచుకుంటారని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యంతోనే సంక్షేమం: జెట్టి కుసుమరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అలాగే కేంద్రంలో కూడా ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ప్రజలకు లబ్ధి కలుగుతుందని టీపీసీసీ నేత జెట్టి కుసుమ కుమార్ అన్నారు. కొద్దికాలంలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చేసిందని అన్నారు. ఖమ్మం ఎంపీగా రఘురాం రెడ్డిని ఇక్కడ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో..మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, సీపీఎం నేతలు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, యర్ర శ్రీకాంత్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రిడ్జి ప్రారంభించాలని కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మే06/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అయిజ పట్టణంలోని పెద్దవాగు బ్రిడ్జికి రెండువైపులా అప్రోచ్ రోడ్డు నిర్మించి, ప్రారంభించాలని ప్రజాసంఘాలు, అఖిలపక్ష కమిటీ నేతలు సోమవారం గద్వాల కలెక్టర్ కార్యాలయ ఏవో భద్రప్పకు వినతిపత్రం సమర్పించారు. బ్రిడ్జిపై రాకపోకలు లేని కారణంగా ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అలాగే మేడికొండ రోడ్డును పూర్తిచేయాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ అద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి మే 6 ( అక్షరం న్యూస్):** మండల కేంద్రంలో ని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకేపీ అద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఏర్పాటు చేశారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం నిరంజన్ రైతులకు కోరారు . ఏ గ్రేడు రకం ధాన్యం ధర 2203 రూపాయలు .సాధారణ గ్రేడు రకం ధాన్యం కు 2183 రూపాయలు . ధాన్యం తేమ శాతం 14 శాతం ఉండాలని ఆయన సూచించారు, మండల పరిధిలోని తెలకపల్లి. దాసు పల్లి. రామ్ రెడ్డి పల్లి. పర్వతాపూర్. రాకొండ . గ్రామాలు రైతులు ఈ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. మండల పరిధిలోని ఏడు గ్రామ సంఘాలు పెద్దూరు. గట్టునెల్లికుదురు. గట్టురాయిపాకుల. గౌతంపల్లి. కార్వ వంగ. నడిగడ్డ. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో తెలకపల్లి ఇన్చార్జి సిసి నరసింహ గట్టు రావిపాకుల ఇన్చార్జి నిరంజన్ సిసి లు మరియు వివోఏలు పరాత్ బేగం. భార్గవి. స్త్రీ నిధి. హమాలి లీడర్ కృష్ణయ్య చిన్నయ్య అబ్బాస్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని వరి కుప్ప దగ్నం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 06 అక్షరం న్యూస్ :** రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన రైతు ఎలువాక సంపత్ కుమార్ కు చెందిన వరి కుప్పకు సోమవారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పూర్తిగా దగ్నం అయింది. నాగేపెల్లి శివారులో రెండు ఎకరాలు భూమి లో మిషన్ తో కోపించిగా బురద ఉండడం వలన కుప్ప పెట్టడం జరిగింది. ప్రమాద వాసత్తు నిప్పు అంటుకొని దగ్ధం అయి 20బస్తాల వడ్లు బూడిది పాలవడంతో సుమారు 50 వేల వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఏలువాక సంపత్ కుమార్ కోరారు..

## బీజేపీ బందీ ఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం పుస్తకా విష్కరణ



**జ్యోతి నగర్ మే 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సీపీఎం ఎన్టీపీసీరామగుండం ఏరియా కమిటీ జనరల్ బాడీ సమావేశం 2వ డివిజన్ భగత్ సింగ్ కాలనీ లో జీ రమణ అధ్యక్షతన సోమవారం జరిగింది.సమావేశానికి ముందు సీపీఎం రాష్ట్ర కమిటీ ప్రచురించిన ,"బీజేపీ బందీ ఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం" బుక్ లెట్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎరావెల్లి ముత్యం రావు మాట్లాడుతూ ,మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 10 ఏండ్ల పాలనలో ధరలు ఆకాశాన్ని అంటే విధంగా పెరిగాయని,ఎప్పుడు లేని విధంగా నిరుద్యోగం గరిష్ఠ స్థాయి కి చేరిందని అన్నారు దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగాయి.దేశంలో 25కోట్ల మందిని పేదరికం నుండి పైకి తెచ్చామని ప్రభుత్వం చ్చెబుతున్నది అదే నిజమైతే 81 కోట్ల మంది కి రేషన్ బియ్యం ఇవ్వాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. విద్యా,వైద్యం,వ్యవసాయం రంగాలకు కార్పొరేటీకరణ చేస్తున్నది .అన్ని రంగాలలో విఫలమైన మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని రాజకీయం చేస్తూ రాజ్యాంగ విలువలను,ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నది అందుకే ఈ దేశ సంపదను,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం రామాచారి, గిట్ల లక్ష్మారెడ్డి,జీ. రమణ,ముతునూరి సంపత్, జీ.సతీష్,తిరుపతి,, ఎన్. బాగ్య, గీత,ఎం సాంబయ్య,నరసిహ్మచరి,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ స్వర్ణకార సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**- అధ్యక్షుడుగా నరహరి కార్యదర్శిగా నగేష్**

**జ్యోతి నగర్ మే 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గోదావరిఖని దుర్గ నగర్ లో లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్ణఖర జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్ అధ్యక్షతన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి స్వర్ణకార సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి లిముఖ్యఅతిథిగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజ్ ఠాగూర్ కి స్వర్ణకార సంఘంలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన కొండపర్తి నరహరి, ప్రధాన కార్యదర్శిగా కట్ల నాగేష్, గౌరవ అధ్యక్షులుగా సామ సత్యనారాయణ గారికి సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధి స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని నా సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో మీకు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి నరహరి , ప్రధాన కార్యదర్శి నాగేష్ కుమార్ , కోశాధికారి కట్ట సీదా రాచారి గౌరవ అధ్యక్షులు



శ్రీరామోజు సత్యనారాయణ, ముఖ్య సలహాదారులు ఉప్పుల లక్ష్మీ నరసయ్య , గుగ్గిల రవీందర్ చారి గారు, మరియుకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీలో లీడర్ కార్పొరేటర్ మహంకాళి స్వామి , పెద్దలు ప్రకాష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నజీముద్దీన్,యువజన కాంగ్రెస్ గోదావరి కాలనీ టౌన్ అధ్యక్షులు శివ, మైనార్టీ నాయకులు ముబీన్ తదితరులు పాల్గొన్నారు





# స్మైల్ ప్లీజ్ ఆధ్వర్యంలో ప్రపంచ నవ్వుల దినోత్సవ వేడుకలు



**- హాస్యవల్లరితో అలరించిన హాస్య ప్రియులు**

**జ్యోతి నగర్ మే 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయ కాలనీలోని రెయిన్ బో పాఠశాలలో ఆదివారం రాత్రి నిర్వహించిన 'హాస్య వల్లరి' అలరించింది. పలువురు మాట్లాడుతూ నిత్య జీవితంలో హాస్యం ప్రాధాన్యతను వివరించారు. హాస్యం కూడా ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో యోగాతో సమానమని డాక్టర్ మదన్ కటారియా ఈ నవ్వుల దినోత్సవ వేడుకలు నిర్వహించడం ప్రారంభించారన్నారు. తెలంగాణలో పూర్తిస్థాయి లాఫింగ్ క్లబ్ గా ఆవిర్భవించిన స్మైల్ ప్లీజ్, కరోనా కాలంలో ఇంటికే పరిమితమైన ఎందరికో ఆహ్లాదాన్ని, ఆటవిడుపును కలిగించిందనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ లాఫింగ్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలని, అవసరమైన సహాయ సహకారాలను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. క్లబ్ అధ్యక్షులు మేజిక్ రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు పక్షాల బాధ్యులు తానిపర్తి గోపాల్ రావు, దయానంద్ గాంధీ, పీఎస్ అమరేందర్, సిహెచ్ ఉపేందర్, సంస్థ ప్రధాన కార్యదర్శి చంద్రపాల్, మొగరం గట్టయ్య, మూల శంకర్, కుమార్ పటేల్, దేవి లక్ష్మీ నర్సయ్య, నిట్టూరి రాజు, వై. లెనిన్, మేజిక్ హరి, టి. వేణు, తిప్పబత్తిని అంజిబాబు, చంద్రశేఖర్, పోషం, సత్యనారాయణ హాజరై స్టాండప్ కామెడీ, స్కిట్స్ తో అలరించారు.

# ఘనంగా గౌతమేశ్వర సంస్థ వార్షికోత్సవ వేడుకలు

**- పలువురికి జాతీయస్థాయి ప్రతిభా పురస్కారాలు**

**జ్యోతి నగర్ మే 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** మంథని శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం మంథనిలోని శ్రీ జానకి రామా కళ్యాణ వేదికలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు, ప్రముఖ కవి, రచయిత దూడపాక శ్రీధర్ రాసిన ' హృదయాగ్రహారంలో', కల్వకోట ఉమాదేవి రాసిన 'ప్రేమతో నాన్నకు', తంగేళ్లపల్లి ప్రభాకర్ రాసిన 'కవన సరాగం' పుస్తకాలను సాహితీ సంస్థ కార్యనిర్వాహక సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన 50 మంది వివిధ రంగాలకు చెందిన కవులు, కళాకారులు, మేధావులకు విశిష్ట జాతీయ స్థాయి ప్రతిభ పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఒక పురస్కారం కవి, కళాకారుల్లో ప్రోత్సాహం నింపుతుందని, వారిని ముందుకు తీసుకువెళ్లే దిశలో అత్యద్భుతంగా దోహదపడుతుందని పేర్కొన్నారు. మంథని ఇంత గొప్ప సాహితీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, పలువురు హర్షం వ్యక్తం చేసారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దూడపాక శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, విశ్లేషకులు, డా. వైరాగ్యం ప్రభాకర్, కవి, వ్యాఖ్యాత మేజిక్ రాజా, పొర్ల వేణుగోపాలరావు, కవయిత్రి పురం మంగ, నమండ్ర వరలక్ష్మి, ప్రముఖ పర్యావరణవేత్త పిట్టల రవి బాబు,



కవి, గాయకులు అరిసనపల్లి శ్రీనివాస్, ఉద్యమ గాయకుడు ఢిల్లీ, ప్రముఖ వ్యాపారవేత్త కొత్త శ్రీనివాస్ గుప్తా, ఆధ్యాత్మిక ప్రచారకులు మేడగోని రాజమౌళిగౌడ్, పాత్రికేయులు రౌతు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ

**-స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తాం**
**- మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**
**- గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 06 అక్షరం న్యూస్ :** ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో మంత్రి దుద్ధిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణ భారీ మెజారిటీతో గెలవాలని ఆంజనేయస్వామి దేవాలయం లో మొదటి గ్యారంటీ కార్డు ను పెట్టి పూజా కార్యక్రమాలు చేసి ప్రారంభించారు.అనంతరం ఆదివారం పేట గ్రామం లో ఐకేపీ సెంటర్లో రైతుల వద్ద కి ఉపాధి హామీ కార్మికులతో మమేకమై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలపై ప్రజల్లో అవగాహన తెస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవలసిందిగా అభ్యర్థించడం జరిగింది.అనంతరం రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తామని పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం.వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తాం, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తాం,ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాం, ఉపాధి కూలీ రోజువారి వేతనం పెంపు చేస్తారని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ 10



సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించాడు తప్ప కనీసం పని దినాలు కూ,,,,డా పెంచలేదని ఎద్దేవా చేశారు.మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివారం పేట గ్రామ శాఖ అధ్యక్షులు మైదం బుచ్చయ్య, రామగిరి మండలం అధ్యక్షులు రొద్ద బాపన్న, రామగిరి మండలం ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య, ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్మం,మంథని అసెంబ్లీ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్,మాజీ ఎంపీపీ నీరజ తులసి రామ్, ప్రచార కమిటీ చైర్మన్ ముత్యాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వేపచెట్టు రాజేశం, మాజీ సర్పంచ్ బుద్ధార్థి బుచ్చయ్య, సీనియర్ నాయకులు అట్టే తిరుపతి రెడ్డి, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి శ్రీకాంత్, చింతల శ్రీనివాసరెడ్డి, ఆరెల్లి విజయ, ఎండీ ఇస్మాయిల్, కుర్రే కొమురయ్య బీరయ్య కోటి కన్నూరి దుర్గయ్య గోడిశేల కమలాకర్ గోడిశేల రవితేజ బండ భాస్కర్ రత్నాపూర్ గ్రామం మహిళా అధ్యక్షురాలు కేక్కెర్ల స్వరూప రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీధర్ వీణ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద, ఫాసిస్టు బిజెపికి తప్ప ఎవరికైనా ఓటు వేయండి

**- పదేళ్లలో చేసిన 100 లక్షల కోట్ల అప్పు అదాని అంబానీ కోసమే... పేదవాళ్ల కోసం కాదు**
**- ఇండియా కూటమి అభ్యర్థులను ఎం.పీ గా గెలిపించండి**
**- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కా? కె రాజన్న పిలుపు**



**జ్యోతి నగర్ మే 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గత పది సంవత్సరాలుగా దేశంలో సుదీర్ఘ పరిపాలన సాగించిన బిజెపి ఫాసిస్టు నియంతృత్వాన్ని దేశంపై రుద్దడానికి తగిన భూమిక తయారు చేసుకునే పనిలో ఉన్న బిజెపికి ఈ పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఎంపీటీసీలోని ఐఎఫ్టియు కార్యాలయం లో సోమవారం జరిగిన ప్రెస్ మీట్ లో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కా? కె రాజన్న పిలుపునిచ్చారు . గత పది సంవత్సరాల కాలంలో బిజెపి 100 లక్షల కోట్ల కు పైగా అప్పు చేసిందని పేద ప్రజలకు అభివృద్ధి కోసం మాత్రం కాదని పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తుల కోసం మాత్రమే ఈ అప్పు చేశారని ఆయన అన్నారు. అదా నీ అంబానీ లాంటి పెట్టుబడిదారుల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన విమర్శించారు. కొత్త తరహా పరిపాలన కొనసాగిస్తూ ఈడి ఐటి సిబిఐ లాంటి ప్రభుత్వ విభాగాలను అటు ప్రతిపక్ష పార్టీలపై ప్రయోగిస్తూ నక్సలైట్ల పేరిట బూటకపు ఎన్కౌంటర్లు చేస్తుందని అన్నారు. అర్బన్ నక్సలిజం పేరుతో చతిస్గఢ్లో ప్రజలపై కాల్పులు జరిపి ఒక్కరోజు 29 మందిని మరో రోజు పది మందిని పరిగెత్తుకుంటూ కాల్చి చంపారని ఆయన అన్నారు. ప్రయత్నిస్తూంది. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న ప్రజా ఉద్యమాల పైన, కార్యకర్తల పైన "ఉపా"లాంటి ఇతర క్రిమినల్ చట్టాలను పెద్ద ఎత్తున ఉపయోగిస్తూ ప్రజాస్వామిక వాతావరణానికి కుదిస్తున్నాయి. అందువల్ల ఈనాడు దేశ ప్రజానీకం ముందున్న ముఖ్యమైన సమస్య ఏమిటంటే బిజెపి ఫాసిస్టు విధానాలను బహిరంగపరిచి ఓడించాలి. ఇప్పుడు మొత్తంగానే రిజిస్ట్రేషన్ లను రద్దు చేసే పరిస్థితికి చేరాయి. ప్రతిపక్ష పార్టీల నాయకుల పైన సిబిఐ, ఈడి, ఐటి లాంటి సంస్థలను ప్రయోగించి ఆ పార్టీల నాయకులను లొంగదీసుకుని వారిలో భాగం చేసుకుంటున్నాయి. ఎలక్ట్రోరల్ బాండ్స్ ద్వారా విరాళాలన్నిటిని తమ గుప్పిట బట్టి వాటిపై గుత్తాధిపత్యాన్ని సాధించి విరాళాలను ప్రతిపక్షాలకు చేరనీయకుండా అడ్డుకునే పరిస్థితిని కల్పిస్తున్నది అని అన్నారు. బిజెపి గెలిస్తే రిజర్వేషన్ రద్దు చేస్తుందని ఆయన విమర్శించారు. భారతదేశం అంతట బిజెపి పార్లమెంటు సభ్యులను ఓడించాలని ప్రత్యర్థులుగా ఉన్న బలమైన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతు చట్టాలను కార్మిక వ్యతిరేక చట్టాలను ఈసారి గెలిస్తే బిజెపి అమలు చేస్తుందని ఆయన అన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం మోడీ మరొకసారి అధికారంలోకి రావడం కోసం ప్రయత్నిస్తుంది ఇప్పటికే బిఎస్ఎన్ఎల్, రైల్వే, కోల్, విమానయానం, నౌకాయానం, ఎల్.ఐ.సి, బ్యాంకులు, తదితర మినీ రత్న మహారత్న నవరత్న కంపెనీలను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు నరేంద్ర మోడీ అప్పగిస్తున్నారు. దేశంలో ప్రజలు స్వేచ్ఛ స్వతంత్రాల కోసం, మెరుగైన సమాజం కోసం సాగిస్తున్న పోరాటాల్లో ప్రయోజనాలే లక్ష్యంగా లిమతోన్మాద, ఫాసిస్టు బిజెపి, ఎన్డీఏ కూటమిని ఓడించాలని,లి సిపిఐ (ఎం.ఎల్ ) న్యూడెమోక్రసీ ప్రజలకు పిలుపునిస్తోంది. ఈ ప్రెస్ మీట్ లో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఈ నరేష్, పార్టీ జిల్లా నాయకులు చిలుక శంకర్, మేరుగు చంద్రయ్య, డివిజన్ నాయకులు, బి బుచ్చన్న, రాజేశం, వెంకటస్వామి, నర్సయ్య.లు పాల్గొన్నారు.

# సీపీఐ కార్యాలయానికి వెళ్లిన కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి





**- పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం**

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /మే 6/ అక్షరం న్యూస్ :** తనను బలపరిచిన వామపక్ష పార్టీల్లో సీపీఐ ఒకటి కాగా.. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి సోమవారం ఆ పార్టీ కార్యాలయానికి వెళ్లి.. అక్కడి నాయకులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ పార్టీ రాష్ట్ర నేత బాగం హేమంతరావు జిల్లా బాధ్యులు పోటు ప్రసాద్ మహమ్మద్ మౌలానలతో కలిసి శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వామపక్షాల మద్దతు ఎంతో గొప్పదని అన్నారు. బీజేపీ తీరుతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. ప్రజాసేవ చేయడానికి పోటీ చేసిన తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి సీపీఐ నాయకులు మహమ్మద్ సలాం జానీ పాషా క్లైమెంట్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో ఊపందుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**- గడపగడపకు కాంగ్రెస్ ముమ్మర ప్రచారం**

**కరీంనగర్, తిమ్మాపూర్ మే 06 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు హాజరై మాట్లాడుతూ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ దేనని ప్రతి ఇంటికి వెళ్లి మహిళలను కోరారు. వారి నుంచి మంచి స్పందన రావడం మహిళలందరూ కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బలపరిచిన వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మేనిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు క్లుప్తంగా వివరించి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో పేషెంట్లకు పండ్ల పంపిణీ..



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 06 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మై వేములవాడా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిప్పాపురం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ వ్యవస్థాపకులు కీర్తిశేషులు యామ రాజమల్లు మూడవ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో సోమవారం రోజున ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మరియు అమృత నర్సింగ్ హోమ్ నందు ఉన్న ఇన్ పేషెంట్లకు పండ్లు బ్రెడ్డు ప్యాకేట్స్ అందించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పాత సంతోష్, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్, మీడియా మిత్రులు మహమ్మద్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**- బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి/మే 6 (అక్షరం న్యూస్):** బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ను పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి .సోమవారం మండల పరిధిలోని గట్టునెల్లికుదురు. గట్టురావిపాకుల. గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలు దగ్గర వెళ్లి కారు గుర్తు కు ఓటు వేసి ప్రవీణ్ కుమార్ ను పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాల హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిందని విమర్శించారు .రాబోయే రోజుల్లో పార్లమెంట్లో హక్కుల కోసం పోరాడే వ్యక్తి విద్య వంతుడు మాజీ ఐపీఎస్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అర్థం రవి , తిమ్మాజీపేట పండు,ఎంపీటీసీ లక్ష్మయ్య, సుబ్బయ్య, మండల నాయకులు మాధవ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీను, సుభాష్ , మాజీ సర్పంచ్ సుగుణ బాబు గౌడ్ మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, నాయకులు భీమయ్య, వెంకటేష్, దామోదర్ రెడ్డి,సత్యం,అహ్మద్, మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ని భారీ మెజారిటీతో గెలిపించండి

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి మే6 అక్షరం ప్రతినిధి :** చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్, లింగంపల్లి విలేజ్, బృందావనం కాలనీ రామయ్య నగర్ కాలనీ లో బీఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని గడప గడపకు చేశారు. గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేసినట్లు పేర్కొన్నారు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి తదితర పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్, వార్డు మెంబర్లు, బస్తీ కమిటీ అధ్యక్షులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు, బూత్ కమిటీ ఇన్చార్జిలు, బూత్ కమిటీ మెంబర్లు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం రైల్వే కాంటాక్ట్ కార్మికులకు కొత్త వీడీఏతో కూడిన వేతనాలు ఇవ్వాలి



**జ్యోతి నగర్ మే 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సౌత్ సెంట్రల్ రైల్వే రామగుండం రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు ఏప్రిల్1 నుండి పెరిగిన వీడిఏ ప్రకారంగా కొత్త వేతనాలు అమలు చేయాలని , కోరుతూ రామగుండం రైల్వే డిపో సిడిఎంఈ కి సోమవారం వినతి పత్రం అందజేశారు. కోల్ వ్యాగిన్ క్లీనింగ్ కార్మికులకు కనీస వేతనం అమలుచేయడం లేదని,రోజుకు రూ 350/ రూ మాత్రమే చెల్లిస్తున్నారు. ఏప్రిల్ 1 నుండి పెరిగిన వీడిఏ ప్రకారంగా అన్స్కిల్డ్.రూ 522/,సెమీ స్కిల్డ్ రూ 610/ స్కిల్ కార్మికునికి రూ.734/లు చెల్లించే లా ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని కోరుతూ కమర్షియల్ సీఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం రామాచారి, రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, మాచర్ల అశోక్ , బొంకూరి మహేష్ పాల్గొన్నారు.

## అయిజలో పోలీసు కవాతు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మే06/అక్షరం న్యూస్:** మండల పరిధిలో రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అయిజ పట్టణ కేంద్రంలో ఎస్సై ఆధ్వర్యంలో ఐటిబిపి కేంద్ర బలగాలు రూట్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ భాస్కర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు ను వినియోగించుకునే పరిస్థితిని కల్పించడంలో భాగంగా ఈ కవాతు నిర్వహించడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ ఎస్సై విజయ్ భాస్కర్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్‌లో చిరుతల రామాయణం

**- పాల్గొన్న మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మే 6 అక్షరం న్యూస్:** రామాయణం నాటక కళ ప్రదర్శనలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ పాల్గొనడం జరిగింది. మండల కేంద్రంలోని రామాలయం దేవాలయ ఆవరణలో చిరుతల రామాయణం నిర్వహించిన సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నాలుగు రోజుల చిరుతల రామాయణంలో ప్రతి ఒక్కరు కొన్ని సందర్భాలలో ఏడుస్తూ, నవ్వుతూ ఉంటారని గుర్తు చేశారు. సీతాదేవి స్త్రీలకు ఆదర్శమన్నారు. జానెడు భూమి కోసం అన్నదమ్ములు హత్యలు చేసుకుంటారని మానవజాతికి అన్నదమ్ములు అంటే రామలక్ష్మణులు ఆదర్శమన్నారు. రామలక్ష్మణులు తండ్రి మాటలు జవదాటారని, నేటి కాలంలో యువకులు తండ్రి ముందే సిగరెట్, మందు తాగుతున్నారని, మొబైల్స్ తో పూర్తిగా యువత చెడిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొపగాని సారయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజనవేన సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోన్నాయి శివరామకృష్ణ, కలువల శ్యామ్, తాండ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ముగ్గురి కుటుంబాలకు ఆర్థిక సహాయం

**-మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపుర్, పెద్దపల్లి జిల్లా మే 6 అక్షరం న్యూస్ :** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన ముగ్గురి కుటుంబాలకు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని గడ్డం భూమయ్య మృతి చెందగ వారి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అవునూరి పవన్ క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్నడగా అలాగే ఏనగంటి నవీన్ ఇటీవల ప్రమాదంలో కాలు ఫ్యాక్చర్ అవగా, ఇరువురి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీపీ గొపగాని సారయ్య గౌడ్ వైద్య ఖర్చుల నిమిత్త అవసరాల కొరకు 10 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజనవేన సదయ్య, జిల్లా నాయకులు పులి ఇంద్రకరణ్ రెడ్డి (బాజీ పటేల్ ), మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,సబ్బని, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, మద్దుల నరేష్ గౌడ్ ,ఎండి రహీం, తాండ్ర సురేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న వేములవాడ ప్రాంతీయ దవాఖాన సిబ్బంది....!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 06 (అక్షరం న్యూస్):** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని ప్రభుత్వ దవాఖానాలో పనిచేస్తున్న సిబ్బందిపై కొంతమంది విధులకు ఆటంకం కలిగించి వైద్యులపై దాడి చేసినందుకు నిరసన గా సోమవారం వేములవాడ ప్రాంతీయ దావాఖానాలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ సూపర్ ఇండెంట్ రేగులపాటి మహేశ్వరరావు మాట్లాడుతూ వైద్యులపై సజీవ దహనానికి ప్రయత్నం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ సంఘం తరపున డిమాండ్ చేసారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్ ఇండెంట్ ఆర్ మహేష్ రావు, డాక్టర్లు తిరుపతి, సంతోష్ చారి, అనిల్ కుమార్, సుభాషిని మరియు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## ముగ్గురి కుటుంబాలకు ఆర్థిక సహాయం

**-మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్**

**కాల్వ శ్రీరాంపుర్, పెద్దపల్లి జిల్లా మే 6 అక్షరం న్యూస్ :** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన ముగ్గురి కుటుంబాలకు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని గడ్డం భూమయ్య మృతి చెందగ వారి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అవునూరి పవన్ క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్నడగా అలాగే ఏనగంటి నవీన్ ఇటీవల ప్రమాదంలో కాలు ఫ్యాక్చర్ అవగా, ఇరువురి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీపీ గొపగాని సారయ్య గౌడ్ వైద్య ఖర్చుల నిమిత్త అవసరాల కొరకు 10 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజనవేన సదయ్య, జిల్లా నాయకులు పులి ఇంద్రకరణ్ రెడ్డి (బాజీ పటేల్ ), మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,సబ్బని, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, ఎనగంటి రవి,ఎండి రహీం, తాండ్ర సురేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, బిజెపిలకు ఓటుతో బుద్ధి చెప్పాలి






**-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**వరంగల్ జిల్లా /మున్సిపాల్ కార్పొరేషన్ /అక్షరం న్యూస్ :**పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపి పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని ధర్మారం,జాన్ పాక, కీర్తినగర్, గరీబ్ నగర్ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించాడు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్,ఎజెండా లేకుండా మత రాజకీయాలు చేసే బిజెపి పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.రాష్ట్రంలో నాలుగు నెలలకే బిఆర్ఎస్ ప్రభుత్వం లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందన్నారు.ప్రజల ఆశీస్సులతో పదేళ్లు బిఆర్ఎస్ పాలన జనరంజకంగా సాగిందన్నారు.తెలంగాణ ద్రోహులైన కాంగ్రెస్,బిజెపి లకు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు.బోగస్ హామీలతో అధికారం దక్కించుకొని హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసి ఇప్పుడు ఎలా ఓటు అడుగుతారని విమర్శించారు.

ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 16 డివిజన్ నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చినట్టే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మన అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కు మెజారిటీ వచ్చే విధంగా కృషిచేయాలన్నారు.ఈ రోజుతో నియోజకవర్గంలో అన్ని గ్రామాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపాడు.

గ్రామాలలో ఇచ్చిన హామీలు విస్మరించడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు.బిఆర్ఎస్ కు మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నారని అన్నాడు.ప్రతి కార్యకర్త కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలన్నాడు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుంకరి మనీష శివకుమార్,డివిజన్ అధ్యక్షులు పోగుల సంజీవ,మాజీ మార్కెట్ చైర్మన్ చింతం సదానందం,మాజీ మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య,నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు కడియం శ్రీహరి ఒక బ్రాండ్ అంబాసిడర్

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేష్**



**జఫర్ గడ్, మే06, అక్షరంన్యూస్ :** జనగామ జిల్లా జఫర్ గడ్ మండల కేంద్రంలోని బిజెపి మండల కార్యాలయంలో బీజేపీ మండల కమిటీ, ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్ పిచ్చి పట్టిన కుక్కలాగా నిన్న మాట్లాడుతూ శ్రీ రాముడు,సీతమ్మ మోదీ, అమిత్ షా గురించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వారి గురించి మాట్లాడే అర్హత లేని వ్యక్తి తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని లేని యెడల హిందువులు,బీజేపీ శ్రేణులు నిన్ను ఉరికించి కొట్టే రోజు వస్తుందని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని మార్ఫింగ్ వీడియోలతో కాంగ్రెస్ ప్రజలని తప్పు దోవ పట్టిస్తోందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న పార్టీ బిజెపి అని, రాజ్యాంగాన్ని మార్చే ఆలోచన కూడా తమకు లేదని అన్నారు.

బీజేపీ పార్టీ అన్ని కులాలకు,మతాలకు,వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని, ఏ మతానికి,కులానికి తాము వ్యతిరేకం కాదు అని స్పష్టం చేశారు.బిజెపి పార్టీ ముస్లిం అయిన అబ్దుల్ కలామ్ ఆజాద్ ని,గిరిజన మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్ర పతులను చేసి బీజేపీ అన్ని మతాలకు కులాలకు ప్రాధాన్యత ఇస్తుంది అనడానికి నిదర్శనం అని అన్నారు.500 సంవత్సరాల అయోధ్య రామ మందిర నిర్మాణ సమస్యను పోరాడి విజయం సాధించిన ఘనత బీజేపీది,మోదీది అని అన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు దేశంలో అనేక ఉగ్ర దాడులు జరిగాయని,నరేంద్ర మోదీ పాలనలో ఒక్క ఉగ్రవాద దాడులు లేకుండా,ప్రజలు ధైర్యంగా,సంతోషంగా ఉన్నారని తెలిపారు. మోదీ తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలకు,చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఇతర దేశాల నాయకులు కూడా మోదీని ప్రశంసిస్తున్నారని, భారతదేశం విశ్వగురువుగా కావాలంటే కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలని,మోదీని 3వ ప్రధానమంత్రిగా చేయడానికి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరీ రమేష్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోరుకొప్పుల నగేష్ గౌడ్, ఎంఆర్పిఎస్ నాయకులు గాదెపాక అయోధ్య,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహ్మద్ వలి పాషా,జిల్లా కార్యవర్గ సభ్యులు బుర్ర తిరుపతి గౌడ్,మండల ఇంచార్జ్ గాదెపాక చిరంజీవి, మండల కోఆర్డినేటర్ గడ్డం రాజు గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి పందిబోయిన రాజు,మండల అధికార ప్రతినిధి మారేపల్లి రవి,మాజీ మండల అధ్యక్షులు తౌటి సురేష్ గౌడ్ కాల్వ రవీందర్ ఎదులాపురం మదన్ మోహన్, మోర్చా మండల అధ్యక్షులు చీకటి శ్రీనివాస్,గీత సెల్ జిల్లా కన్వీనర్ మెరుగు రామరాజు గౌడ్,బీజేవైఎం జిల్లా నాయకులు కోరుకొప్పుల లోకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థిని ఆశీర్వదించాలి

**- ఇంటింటి ప్రచారం**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్),మే 06:** వరంగల్ లోకసభ ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం మండల కేంద్రంతో పాటు మండలం లోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో పాటు కార్యకర్తలు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా మహిళా కార్యదర్శి పోరెడ్డి లక్ష్మి ప్రభాకర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు దక్కుతాయని అన్నారు. కడియం కావ్య గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలనీ అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుండి కడియం కావ్యకు అత్యధిక మెజార్టీటి అందించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సంక్షేమ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తిరుగుతూ వివరిస్తూ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ కు పట్టం కట్టాల్సిన అవశ్యకత గురించి వివరిస్తూ కడియం కావ్యను అత్యదిక మేజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి,నామాల బుచ్చయ్య,మల్కాపురం లక్ష్మయ్య,ఎండి బాసు మియా,నరేష్, కడారి రవి, రాయప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మండలంలో అందరి చూపు కాంగ్రెస్ వైపు





**ఓదెల/ పెద్దపల్లి మే 06(అక్షర న్యూస్):** ఓదెల మండలంలో దినదినం బి.ఆర్.ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు సోమవారం దాదాపు 40 మంది తో కలిసి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల సీనియర్ నాయకులు ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్. సోమవారం ఎలిగేడు మండలంలోని, శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే విజయరమణా రావు నివాసంలో. బి.ఆర్.ఎస్ పార్టీని వీడి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈయన ఈ నేపథ్యంలో తమతోపాటు రాచర్ల రాజేశం మాజీ ఉపసర్పంచ్, వంగ రాజమల్లు మాజీ వార్డు సభ్యులు పందేనా నర్సింగం మాజీ వార్డు సభ్యులు. పిట్టల రామచంద్రం ముదిరాజ్ సంఘం మంద కృష్ణ మూర్తి ముదిరాజ్ సంఘం తుడి రాజయ్య, ప్రవీణ్

ముదిరాజ్ సంఘం కానుగంటి శంకరయ్య ,మ్యాడగొని సంతోష్ గౌడ్, అల్లం అజ్జిర్, బోడకుంట శివయ్య, రవికాంటి ప్రభాకర్ తో పాటు మరియు వారితో పాటు తన అనుచర వర్గం టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు అదేవిధంగా

ఓదెల గౌడ సంఘం నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు. ఒళ్ళాల శంకరయ్య ఉపాధ్యక్షులు మార్క సాధనందం, నాగపూరి రవి కుమార్, శ్రీనివాస్, భూసారపు కనకయ్య, పడాల మల్లయ్య బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అదేవిధంగా

ఓదెల గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు తీగల సాధనందం ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు ఓదెలు, స్వామి,శంకరయ్య, తిరుపతి, అంజి దస్తగిరి, నూతి సత్యనారాయణ తో పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.. చేరారు

వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి, విజయాలకు కృషి చేయాలని అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని కోరిన ఎమ్మెల్యే విజయరమణ రావు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి ఓదెల ఎంపీటీసీ బోడ కుంటి లక్ష్మీ చిన్నస్వామి రెడ్డి రజనీకాంత్ చీకట్ల మొండయ్య నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ ఎంపీటీసీ గోపు లావణ్య నారాయణరెడ్డి అల్లం సతీష్ తోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, , కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశం సుభిక్షంగా ఉండాలంటే రాహుల్ గాంధీ ప్రధానిగా రావాలి

- బైక్ ర్యాలీతో జనసంద్రంగా మారిన కొత్తగూడ..
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పంచాయితి రాజ్ శాఖ మంత్రి సీతక్క



**మహబూబాబాద్/పాఖాల కొత్తగూడ /మే 06/అక్షరం న్యూస్:** ప్రధాన మంత్రి మోడీ కుబేరులు అయిన అంబానీ, అదానీలకు దేశ ధనాన్ని పంచిపెడుతూ దేశాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నాడు. దేశం సుభిక్షంగా ఉండాలంటే రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయవలసిన అవసరం ఎంతో ఉందని స్త్రీ, శిశు, పంచాయితి రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క) అన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కొత్తగూడ,గంగారం మండలాల్లో పర్యటించారు.
ముందుగా గుంజేడు ముసలమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గంగారం మండలం తిరుమలగండి నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్తగుడలో ఏర్పాటు చేసిన సమావేశంలో టి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన దాదాపు 200 కుటుంబాలను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లడుతూ కొత్తగూడ, గంగారం మండలాలతో విడలేని బందం అని ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో ప్రతి సారి భారీ మెజారిటీ ఇచ్చిన గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాను అని అన్నారు. అదికారంలోకి వచ్చిన అనధి కాలంలోనే ఉమ్మడి మండలాల్లో వందల కోట్లు వెచ్చించి దాదాపు అభివృద్ధి పనులు చేశామని అన్నారు. బీ జే పీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తూ హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెడుతుందని అన్నారు.ప్రధాని మోడి రాజ్యాంగాన్ని మార్చేందుకు అదికారంలోకి రావటానికి ప్రయత్నం చేస్తోందని అన్నారు.
దేశం అంతా కాంగ్రెస్ గాలి వీస్తుంది కేంద్రంలో కాంగ్రెస్ పాలన రాబోతుంది రాహుల్ గాంధీ ప్రధాన మంత్రీ అవుతున్నాడని భరోసా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటిలను ప్రజలు ఆదరిస్తున్నారని ప్రతి పక్షాలు ఓర్వలేక విమర్శలు చేస్తు కారు కూతలు కుస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే ఆరు గ్యారంటీలతో పాటు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలువబోతున్నారని మీ అమూల్య మైన ఓటు వేసి భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జెడ్పిటిసి పుల్సం పుష్పలత శ్రీనివాస్,ఎంపిపి విజయ రూప్ సింగ్, మాజీ సర్పంచ్ మల్లెల రణదీర్ ఎంపిటిసి హలావత్ సాలుకి సురేష్, బిట్ల శ్రీను, సుంకరబోయిన మొగిలి, లావణ్య వెంకన్న, మౌలానా, యాకుబ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న యువ నాయకుడు

- సొంత గూటికి చేరిన సల్మాన్



**మహబూబాబాద్/పాఖాల కొత్తగూడ /మే 06/అక్షరం న్యూస్:** కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉంటూ వ్యక్తిగత జీవితంలో బాధ్యత యుత వ్యవహారాలలో నిమగ్నమై అప్పుడు చేసిన సేవలు ప్రస్తుతం పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు మళ్ళీ పునరావృతం చేస్తూ ప్రజా సేవా చేస్తూ రాజకీయాల్లో ప్రయాణించాలని ఆసక్తితో సోమవారం పంచాయితి రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క) సమక్షంలో షేక్ సల్మాన్ కాంగ్రెస్ పార్టిలో చేరారు. విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు ఉన్న సల్మాన్ ఇంటర్ మీడియేట్ లో నే అప్పటి ఉమ్మడి కొత్తగూడ మండలానికి పొడెం వీరన్న నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ సంఘమైన ఎన్ ఎస్ యూ ఐ ను మండలం లో స్థాపించి ,పార్టీ ఆదేశానుసారం ఎన్ఎస్యుఐ మండల అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టి విద్యార్థి సమస్యల పట్ల సంఘం బలోపేతం పట్ల కృషి చేస్తున్న సమయంలో , అప్పటి పార్టీ బాధ్యులు, మరియు అధిష్టానం సల్మాన్ ను గుర్తించి, యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు బాధ్యతలను సల్మాన్ కు అప్పగించింది. యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పోరిక సాయి శంకర్ నేతృత్వంలో అత్యధిక సభ్యత్వాల నమోదు చేపట్టినందుకు ఆనాడు ఉన్న ఎలక్షన్ కంటెస్టెడ్ సిస్టం లో భాగంగా సల్మాన్ పాషకు ములుగు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై, అదేవిధంగా మరో రెండు సంవత్సరాల తర్వాత మళ్లీ యువజన కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ అధ్యక్ష అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం నియమించింది. ఇలా నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేత బలోపేతం మరియు పార్టీ కార్యక్రమాల మీద ప్రత్యేక దృష్టి పెట్టి అధిష్టానం దృష్టిలో ఒక మంచి యువ నేతగా పేరు తెచ్చుకోవడం జరిగింది. తదుపరి కొన్ని అనివార్య కారణాలవల్ల పార్టీ కార్యక్రమాలకు మరియు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉన్న సల్మాన్, గత కొన్ని ఏళ్లుగా మీడియా రంగంలో పనిచేస్తూ ఐజేయు అనే ఒక మీడియా జర్నలిస్ట్ యూనియన్ ను ఏర్పాటు చేసి ప్రస్తుతం కొత్తగూడ మండల అధ్యక్ష పదవిలో ఉన్న సల్మాన్ , సోమవారం నాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహబూబాబాద్ పార్లమెంటు సన్నాహక సమావేశంలో మంత్రి సీతక్క, పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఆధ్వర్యంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. ప్రస్తుతం మహబూబాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ కి పోటీ చేస్తున్న బలరాం నాయక్ కి సల్మాన్ అత్యంత సన్నిహితుడిగా ఇటు మండలంలో మరియు ములుగు నియోజకవర్గ స్థాయిలో కూడా తెలిసిన విషయమే.

## నీటిపారుదల శాఖకు అప్పగించిన భవనాన్ని అక్రమ నిర్మాణం చేపడుతున్న భూమిపై

# ప్రభుత్వ అధికారుల విచారణ చేపట్టాలి


- దళిత ప్రజాసంఘాల జేఏసీ
- బీసీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మే 6 అక్షరం న్యూస్:** నీటిపారుదల శాఖ కు అప్పగించిన భవనం ముందు నిరసన ధర్నా చేయడం జరిగింది.నిరసన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూలిదళిత రత్న కళ్ళేపెల్లి ప్రణయ్ దీప్, దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు,బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్లిజనత యూత్ అధ్యక్షులు శ్రీ రామోజీ మురళిలి
లి13వవార్డు ప్రజలు ఉద్యమానికి సిద్ధంలికావాలనపిలుపునిస్తున్నాం స్థానిక గాంధీనగర్ 13వ వార్డులోని గత ఐదు సంవత్సరాల క్రితం గొప్ప మనసుతో దొడ్డ మోహన్ రావు తన తల్లి దొడ్డ పారిజాతం పేరు మీద ఉన్న హౌస్ నెంబర్1-712/1, గల ఇంటిని భవనం అప్పటి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ కి ఇంటి తాళం హ్యాండ్ వర్ చేయడం జరిగింది, ఇట్టి భవనం నీటిపారుదల శాఖ కార్యాలయం కొరకు ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది, ఇట్టి భవనం కొంత శిధిల వ్యవస్థలో ఉండడం వల్ల, నేటి పారుదల శాఖ వారు కొత్త భవనం మంజూరు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగింది, ఇట్టి కాలయాపనలో భాగంగా, ఈ భవనం ఖాళీగా ఉండటం వల్ల, కొంతమంది ప్రవేట్ వ్యక్తులు విలువైన స్థలం భవనం మీద కన్నేసి.. నర్సంపేట పట్టణ ప్రజలను నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ... మోహన్ రావు కి చెడ్డ పేరు తీసుకురావాలనే ఉద్దేశంతో.. అతనే అమ్మేడని... అతను కలెక్టర్ కు తాళమే ఇవ్వలేదని, ప్రభుత్వానికి హ్యాండ్ వర్క్ చేయలేదని, ఒకవేళ చేసినా తీసుకుంటే తప్పేముందని, మోహన్ రావు కి చెడ్డ పేరు తీసుకువస్తూ... ఆ భవనానికి సంబంధించిన ఫర్నిచర్ ను దొంగలిస్తున్నారు... వెంటనే ఆ భవనానికి సంబంధించిన కిటికీలు దర్వాజాలు తీసుకుపోయిన వ్యక్తులపై చర్యలు తీసుకొని, ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని... దాతృత్వంతో దానం చేసిన వ్యక్తులకు పేరు వచ్చే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు... 13వ వార్డు ప్రజలతో ప్రజా పోరాటాలు, ధర్నాలు నిరసనలు చేయడంలో వెనకడుగు వేయమని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి.. ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు రవి రాజు లిదళిత రత్న కల్లెపెల్లి ప్రణయ్ దీప్లిదళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ మహా జనసోషలిస్టపార్టీ వరంగల్ జిల్లాబీసీకులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, జనతా యూత్ అధ్యక్షులు శ్రీరామోజుమురళిలి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో,కార్నర్ మీటింగ్ విజయవంతం చేయాలి

- నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ జిల్లా /క్యాంప్ కార్యాలయం /అక్షరం న్యూస్ :**వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు సాయంత్రం 6 గంటలకు హన్మకొండ లో వేయిస్థంబాల గుడి నుండి హన్మకొండ చౌరస్తా వరకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి రోడ్ షో కార్యక్రమం అనంతరం చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగనుంది.కావున కాంగ్రెస్ పార్టీ నాయకులూ, కార్యకర్తలు, డివిజన్ అద్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షా కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## వాగ్దేవి పాఠశాల పదవతరగతి విద్యార్థులకు సన్మానం



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, మే - 06 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో వాగ్దేవి స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అభిందించినారు ఇందులో ముగ్గురు విద్యార్థులు సహస్ర,, నాగశ్రీ తేజశ్రీ ,10 జిపిఎ. చిలుక శ్రీనిత్య, 9.8 జిపిఎ. సహస్ర 9.7 హావిల 9.5 అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ లను ఆది శ్రీనివాస్ ప్రశంసించారు రానున్న రోజుల్లో మంచి ఉద్యోగం సాధించాలని తెలుపారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పర్శరాం, శ్రీనివాస్, నాయక్, రామకృష్ణ, శ్రీనివాస చారి, వెంపటి సంతోష్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రురాలి అమ్మకి ఆర్థిక సహాయం



**కరీంనగర్/సైదాపూర్,మే06(అక్షరం న్యూస్):** మండలంలోని వెంకెపల్లి లో తమతో చదువుకున్న1993బి1994 పదవ తరగతి మిత్రురాలు కందుకూరి భాగ్యలక్ష్మి తండ్రి కందుకూరి సత్యనారాయణ ఇటీవలే అనారోగ్యం తో మరణించారు.తోటి క్లాస్ మేట్స్ కలిసి స్నేహితురాలు వాళ్ళ అమ్మ కందుకూరి వరలక్ష్మి కి మిత్రులు తమకు తోచిన విధంగా తలా కొంత డబ్బులు వేసుకుని రూపాయలు 16700 ఆర్థిక సహాయం అందజేశారు.

## మోసపూరిత మాటలకు మోసపోవద్దు

- మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి రూరల్ మే 6 అక్షరం న్యూస్:** మోస పూరిత మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తగిన బుద్ధి చెప్పాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం సబ్బితం, రాఘవపూర్,దేవునిపల్లి అందుగులపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గ్రామాల్లోని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కొప్పుల ఈశ్వర్ ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ..కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మోసం చేసి ఆరు గ్యారంటీ ల పేరు చెప్పి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు.బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు...అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు...ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి - శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, బి ఆర్ ఎస్ వి జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యడ సతీష్,వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య,సలెంద్ర రాములు, ధర్మపురి, ఎంపీటీసీ లక్ష్మణ్ , మాజీ సర్పంచ్ లు చుంచు సదయ్య, రామస్వామి, కిషన్,గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్, అంతగిరి కొమురయ్య, నర్సింగం, దామ సదయ్య ,నాయకులు తాడిశెట్టి శ్రీకాంత్, దూడపాక శంకర్ రహీం, గుర్రాల సురేష్,పులిపాక బాండ్, చంద్రమోగిళి , సందీప్, బన్నీ, హరిశంకర్,వొడ్నాల శంకర్, డొంకెన రమేష్, బొడ్డు చంద్రయ్య, సతీష్, జగదీశ్, జనగామ సదయ్య,గుండ సధాకర్, రాజేశం, కొయ్యడా అంజి బాబు, పుల్లూరి రాజేష్, మల్లయ్య, మణిదీప్, తిరుపతి ,బొడ్డుపెల్లి తిరుపతి, నర్సయ్య, బొడ్డుపెల్లి రాజేశం, నారాయణ ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కొప్పుల ఈశ్వర్‌ని భారీ మెజారిటీతో గెలిపించండి: దాసరి ఉష

**ఓదెల/ పెద్దపల్లి మే 06. (అక్షరం న్యూస్) :**
13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్లు ఎంపిక భారీ మెజార్టీతో గెలిపించాలని సోమవారం ఓదెల మండలం కనగర్తి గ్రామం లో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మన సింగరేణి (బొగ్గు) కార్మికుడు కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని గ్రామాల్లోని మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కొప్పుల ఈశ్వర్ ను కల్పించాలని కోరారు.
ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ తరతరాలుగా ఎన్నో ఏండ్లు గడిచిన కొందరు రాజకీయ నాయకులు మరియు కుటుంబ సభ్యులే రాజకీయాల్లో ఉంటున్నారు . ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపిస్తే మన ప్రాంతం కోసం కొట్లాడి నిధులు తేగలడా? మన పేద ప్రజల సమస్యలను తీర్చగలడా? రైతన్న కుటుంబ సమస్యలు విద్యార్థుల సమస్యలపై పార్లమెంట్లో గళం విప్పగలరా? భోగాలు అనుభవించే వారికే కాదు త్యాగాలు చేసే వారికే మన ఓటు చేయాలని వాళ్ళు నోటు తో వస్తే మనం ఓటుతో వెళ్దాం అన్నారు.
పేద ప్రజల ప్రక్షాన ఉండే మన బిఆర్ఎస్ నాయకుడు కొప్పుల ఈశ్వర్ ని గెలిపించుకుందాం . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఓదెల మండలం కనగర్తి గ్రామ నాయకులు ఎంపీటీసీ ఆరెల్లి మొండయ్య,సరోజన,వర్డ్ మెంబర్ అంబాల పద్మ, వార్డ మెంబర్ దాసరి కుమార్ అనుష, బండ నిఖిల్ , దొడ్డి అశోక్, రావుల స్వామి గ్రామ అధ్యక్షుడు , పర్వటి కోమల్ రెడ్డి, పిట్టల సారయ్య, గట్టు సమ్మయ్య, నాయకులునర్ల అంజయ్య, విలేజ్ ప్రెసిడెంట్ పెగడ శ్రీనివాస్, సలేంద్ర కొమురయ్య, బొల్లం భూమయ్య,పర్శ శంకర్, లక్షయ్య, హన్మాండ్లు ,చింతల సంతోష్, కల్వల శ్రీనివాస్,కరేంగల శ్రీనివాస్,కరెంగల అజయ్,కల్వల రవి,గోపాల్,సది,బత్తుల లింగయ్య, చిట్టవెన వినీత్ ,నర్ల సాయి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609